




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 12 ఏప్రిల్ 2025 18 పేజీలు


## నేతన్న, రైతన్నల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత



- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధికి ఇప్పటికే 900 కోట్ల ఆర్డర్లు
- అపెరల్ పార్క్‌లో మరో పరిశ్రమను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్‌లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో నిర్మించిన లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ (టెక్స్ పోర్ట్) యూనిట్‌ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి (మిగతా 2లో)

## ఏసీబీ వలలో
# ట్రెజరీ ఉద్యోగి

- రూ. 7,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీనియర్ అకౌంటెంట్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో శుక్రవారం రూ. 7,000 లంచం తీసుకుంటూ సీనియర్ అకౌంటెంట్ అరిగే రఘు కుమార్ ఏసీబీకి చిక్కాడు. కరీంనగర్ ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి కథనం ప్రకారం కోరుట్లకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి తన సిపిఎస్ అకౌంట్ లో రూ 1లక్ష 7000 క్లెయిామ్ చేయడానికి రూ 7000 లంచం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చు కుని బిల్లు పాస్ చేశాడు. అయితే తనకు ఒప్పుకున్న లంచం డబ్బులు ఇవ్వాలని తరచు వేధింపులకు గురి చేయడంతో విసిగి పోయిన బాధిత ఉద్యోగి ఏసీబీని ఆశ్రయి ంచాడు. అన్ని ఆధారాలను పరిశీలించిన ఏసీబీ అధికారులు ఉన్నతా ధికారులకు సమాచారం ఇచ్చి వారి ఆదేశాల మేరకు




(మిగతా 2లో)

## గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త
# మహాత్మ జ్యోతిరావు పూలే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి
- జయంతి ఉత్సవాలలో పలువురు వక్తలు

2లో



## యువ వికాసం అమలుకు అధికారులు
# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2లో



## జై హనుమాన్ నామస్మరణతో
# మార్మోగుతున్న కొండగట్టు

- దారులన్నీ కొండగట్టు వైపే..
- ప్రారంభమైన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు
- వేల సంఖ్యలో తరలివచ్చిన దీక్షపరులు భక్తులు

**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా మాల ధరించిన దీక్ష పరులు వివిధ (మిగతా 2లో)





# నేతన్న, రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

(మొదటి పేజి తరువాయి)

తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి,ఉద్యోగుల తో ముచ్చటించారు.అనంతరం జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, నేతన్న లకు జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.20 వేల 600 కోట్ల రూపాయలు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల



రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని వెల్లడించారు.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని గతంలో తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.రాష్ట్ర బీసి సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో



అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూసిరిసిల్ల ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని,ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ , ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి**

**- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు**

**- రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యువ వికాసం అమలు కు అధికారులు కట్టుది ట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని, తెల్ల రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం లో వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లెదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీ కరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆఫ్ లైన్, ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ చేయాలని, ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తులను సైతం ప్రింట్ తీసుకొని పెట్టుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి, బ్యాంకర్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ఒకరు కలుపుకొని బృందంగా ఏర్పాటు కావాలని అన్నారు.మండల బృందం దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులను గుర్తించి జిల్లా బృందానికి పంపాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 32 వేల దరఖాస్తులు వచ్చాయని, ఏప్రిల్ 14 వరకు మరో 3 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫి కేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల వివరాలను ఏప్రిల్ 15 నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి తెలిపారు. ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికకు ఎంపీడీఓ లు ,మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లతో చర్చించి తుది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు పాటించే విధి విధానాలు, షెడ్యూల్ పై మీడియా ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండాలని అన్నారు.దరఖాస్తుల స్క్రుటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ ,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడిఓలు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ట్రెజరీ ఉద్యోగి

(మొదటి పేజి తరువాయి)

రఘు కుమార్ ను రూ 7000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితున్ని కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్ట్ లో రిమాండ్ నిమిత్తం ప్రవేశపెడతామని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి మాట్లాడుతూ ఎవరైనా ఉద్యోగులు లంచం గురించి వేదింపులకు పాల్పడితే కరీంనగర్ ఏసీబీ డిఎస్పీ సెల్ నంబర్ 91543 88955 కి గాని వాట్సప్ నంబర్ 9440446106 కు గాని టోల్ ఫ్రీ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# జై హనుమాన్ నామస్మరణతో మార్మోగుతున్న కొండగట్టు

(మొదటి పేజి తరువాయి)



రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో కొండగట్టుగుట్ట పైకి చేరుకుంటున్నారు కొండ గట్టు కాషాయ మాయమైంది.. కొంతమంది వాహనాల ద్వారా వచ్చినప్పటికీ మరి కొంతమంది మాల ధరించిన స్వాములు మొక్కులు చెల్లించుకునేందుకు కాలినడకన తమ స్వగ్రామాల నుండి పాదయాత్ర చేస్తూ శుక్రవారం గుట్టపైకి చేరుకున్నారు.. అనంతరం దీక్షపరులు కోనేరు లో స్నానం చేసి గుట్టపై ఏర్పాటుచేసిన ప్రత్యేక గదులలో వేద పండితుల సమక్షంలో మాల విరమణ చేసుకున్నారు. తథానంతరం ఆంజనేయస్వామి దర్శనం కోసం క్యూలైన్లలో వేలాదిమంది దీక్షపరులు భక్తులు నిల్చుని జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించారు. వాహనాల ద్వారా వచ్చే భక్తులు నాచుపల్లి జేఎన్టీయూ ప్రాంతంలో పోలీసులు అక్కడే ఆపి పార్కింగ్ కేటాయించిన స్థలంలో నిలుపుదల చేస్తున్నారు. అక్కడినుండి సుమారు కిలోమీటర్ గుట్ట పైకి కాలినడకన భక్తులు వెళుతున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్న దృష్ట్యా భక్తుల కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రధాన రహదారుల వెంట ఆలయ అధికారులు మంచినీటి వసతి భక్తులు పద్ధతిలో నిలుచుకునేందుకు చలువ పందిర్లు మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.. కొండగట్టుగుట్ట పైన రహదారుల వెంట పోలీసులు నిఘా కెమెరాలను అమర్చారు. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా నిఘా కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నారు.. జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి గుట్ట కింది నుండి ఆలయానికి వెళ్లే రహదారిలో భక్తులు మాల స్వాములకు కేవలం కాలినడకన మాత్రమే పోలీసులు అనుమతిస్తున్నారు.. ఎటువంటి వాహనాలు మాత్రం అనుమతించడం లేదు. వాహనాల ద్వారా వచ్చే భక్తులు దొంగల మారి వద్ద నుండి నాచుపల్లి మీదుగా జేఎన్టీయూ కళాశాల మీదుగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా గల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ సహా పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే రాసిన పుస్తకాన్ని, తెలుగు, ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల


శనివారం 12 ఏప్రిల్ 2025




# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని పరిశ్రమల,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లహరి గ్రాండ్‌లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్,ఆడెపు మహేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులచే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభా కాంక్షలు తెలిపారు.ఈ దేశంలో జర్నలిజం ప్రజాస్వా మ్యాన్ని పటిష్టంగా పనిచేసేలా చూస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారాధిగా నిలిచి సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని వారు సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్,సెస్ చైర్మన్ చిక్కల రామా రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కామన్ వనిత,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల సీఐ కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు చొప్పదండి ప్రకాష్,జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, సీని యర్ జర్నలిస్ట్ కర్నాల భద్రాచలం, తడక విశ్వనాథం, టివి నారాయణ పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలపడము మన అందరి బాధ్యత

### - మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



దేశ మహనీయుల జీవిత చరిత్రలను విషయాలను నేటి తరానికి తెలపడం మన అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో స్థానిక జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సావిత్రి బాయి పూలే ను పూలమాలలు సమర్పించుకొని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని వివక్ష అసమానతలను తొలగించడానికి అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తన భార్యకు గురువై విద్య బోధించి తన భార్య ద్వారా మహిళలకు విద్యాబోధన చేయించిన ఘనత జ్యోతిరావు పూలే అని ఇటీవలనే చందుర్తి గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో వారి విగ్రహాలను ఆవిష్కరించుకొని మొట్టమొదటి జయంతిని జరుపుకోవడం సంతోషకరంగా ఉందని మహనీయుల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలియజేయడానికి గొప్ప గొప్ప మహనీయుల జయంతి వర్ధంతిలను జరుపుకోవాలని ఏప్రిల్ మాసంలో ఎందరో మహనీయుల వర్ధంతి జయంతులనుజరుపుకొంటున్నామని అన్నారు అఖిల భారత కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పేరున ప్రతి పల్లె పల్లెలో గడపగడపకు మహాత్మా గాంధీ అంబేద్కర్ అనేక మహనీయుల ఆలోచన విధానాలను తెలపడం జరుగుతుందని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని దేశంలో వివక్షతను తొలగించడానికి కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ ఏఎంసీ ఉపాధ్యక్షులు బొజ్జ మల్లేశం, నాయకులు గొట్టే ప్రభాకర్ పులి సత్యం దారం రామచంద్రన్ ఇందూరు మదు, మర్రి కృష్ణ, కత్తి శంకర్, పరుశరాములు, మేకల గణేష్, దేవుడు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్‌పై దుష్ప్రచారాన్ని ఆపండి

### - ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ - నేరెళ్ల ఘటనపై తీసుకున్న చర్యలను వివరించిన ఎస్సీ కమిషన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనలో ఎస్సీ కమిషన్ తీరుపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్‌పై సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నేరెళ్ల ఘటనపై ఎస్సీ కమిషన్ తీసుకున్న చర్యల వివరా లను వెల్లడించారు.8 ఏళ్ల క్రితం (2017లో) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 'నేరెళ్ల' ఘటనలో కొంతమంది సోషల్ మీడియా వేదికగా జాతీయ ఎస్సీ కమిషన్‌ను బదనాం చేస్తున్నట్లు సమాచా రం అందుకున్న ఆ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తు న్నామన్నారు. దళితుల పక్షాన పనిచేసే ఎస్సీ కమిషన్‌ను నిందించడాన్ని ఆయన తప్పుపట్టారు. తక్షణమే ఆ దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని కోరారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నేరెళ్ల ఘటనలో ఎస్సీ కమిషన్ జరిపిన విచారణతో పాటు ప్రభుత్వానికి పంపిన మధ్యంతర నివేదికను సైతం మీడియాకు విడుదల చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా, బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తూ ఆ నివేదికను రూపొందించిన అంశాన్ని గుర్తు చేశారు.ఆ నివేదికలో జాతీయ కమిషన్ పేర్కొన్న వాటిలోని ముఖ్యాంశాలు వెల్లడించారు. నేరెళ్ల ఘటనపై హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరపాలని, విచారణ సాఫీగా జరగాలం టే సిరిసిల్ల జిల్లా ఎస్పీని బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. ఘటనతో సంబంధం ఉన్న సంబంధిత డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలని,బాధితులకు పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. బాధితులకు రూ.5 లక్షల పరిహారం అందించాలని కూడా నివేదికలో పొందుపరిచినట్లు ఆయన వెల్లడించారు.

## గురుకుల విద్యార్థులకు అంతర్జాతీయ అవార్డులు

**సూర్య ఎల్లారెడ్డిపేట్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట దుమల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. ముంబైకి చెందిన రంగోస్తవ్ అనే సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌లో విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆర్ట్ టీచర్ అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్ట్ డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కలరింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని బహుమతులు సాధించారు. గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎల్. నందిశ్వర్ ఇంటర్నేషనల్ లెవెల్‌లో 2వ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నాడు.అతనితో పాటు పాల్గొన్న విద్యార్థులకు వివిధ కేటగిరిలలో అవార్డులు సాధించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మంజిత్, వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## వరి దాన్యం కేంద్రాల్లోనే మద్దతు ధర

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రభుత్వం ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆనంతారం, చిక్కుడువానిపల్లె, జంగంరెడ్డి పల్లే, వెంకట్రావు పల్లే, సోమారం పేట, రేపాక గ్రామాల్లో మానకొండూరు ఎమ్మెల్యే ఆదేశాలతో వరి దాన్యం కొనుగోలును ప్రారంభం చేశారు.రైతలందరూ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత నాగయ్య,ఐకెపి ఏపిఎం వాణి శ్రీ, సిసిలు రాజేశ్వరి, సాధయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు,విఓ అధ్యక్షురాళ్లు,విఓఏలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి


**సూర్య బోయినపల్లి**



బోయినపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘాలు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మొట్టమొదటి సారిగా పాఠశాలలు స్థాపించి అందరికి విద్యను అందించి అదేవిధంగా సమాజంలో వున్నా అన్ని రుగ్మతలను తొలగించి అందరికి సమానహక్కులు కల్పించించడానికి అయన చేసిన త్యాగం మరువలేనిదని వారు కొనియాడారు. సత్య షోదక్ సమాజ్ స్థాపించి వితంతువులకు మళ్ళీ వివాహాలు జరిపించి స్త్రీలకు వున్నా గొప్ప తనాన్ని చాటి చెప్పిన పోరాటాయోధుడు పూలే అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి, బిఎస్పీ నాయకులు కట్ట రాజయ్య, బొడ్డు రాజలింగం, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, చారి, దాసరి సుధాకర్, పెగ్గెర్ల సిద్దు, పెగ్గెర్ల రాజశేఖర్, అలవాల అజయ్, చంద్రగిరి భాస్కర్, ఏడపెల్లి రాజు, ఏడపెల్లి నర్సయ్య,భూమలింగం, లచ్చిరెడ్డి, పర్శరాములు, భూమయ్య, వెంకటి, గంగిపెల్లి సుధాకర్, లచ్చయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడేపు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,గాజుల సదానందం,మోర శ్రీహరి పాల్గొన్నారు.

### విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన

# మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

**- వారి స్పూర్తి తో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు**

**- కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణలతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.సునీత, కలెక్టరెట్ ఏ ఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్, మానల కిషన్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, 5 వేల రూపాయలు జరిమాన

**సూర్య జగిత్యాల**



వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడైన చెట్పల్లి సురేష్ (36) దోషిగా తేలుస్తూ ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి నీలిమ జీవిత ఖైదు తో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరపేటకు చెందిన షేక్ అహ్మద్ మేస్త్రి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. 2023 ఫిబ్రవరి 18 శివరాత్రి పండుగ సందర్భంగా పనిలోకి వెళ్లకుండా అతని స్నేహితులతో కలిసి ఇంటి దగ్గర మద్యం సేవిస్తుండగా అతనితో చెట్పల్లి సురేష్ సిమ్ కార్డ్ విషయంలో గొడవ పెట్టుకొని మాట మాటా పెరిగి సురేష్ తన జేబులో ఉన్న నెయిల్ కటర్ తీసి షేక్ అహ్మద్ కడుపులో పొడిచాడు. తీవ్ర రక్త స్రావం అయినది గమనించిన అతని బావమరిది షేక్ అహ్మద్‌ను మెట్పల్లి హాస్పటల్‌కు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల హాస్పిటల్‌కు తరలించాడు. అక్కడ నుండి నిజామాబాదు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. మృతుడి బావమరిది ఫిర్యాదు మేరకు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై శ్యామ్ రాజ్ కేసు నమోదు చేయగా సి.ఐ లక్ష్మీనారాయణ దర్యాప్తు చేసి నిందితుడు అయన సురేష్‌ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్‌ను విచారించిన జడ్జ్ నీలిమ నిందితునికి జీవిత ఖైదు తో పాటు 5000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడిం చారు. ఈ కేస్‌లో పీపీగా మల్లికార్జున్, ఇన్వెస్టి గేషన్ ఆఫీసర్స్‌గా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్సై శ్యామ్ రాజ్ సి.ఎం.ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సి ఎం స్ లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పైకేస్‌లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ, పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి ఏకీన్ పూర్ పరిధిలోని సంగెం, నాగులా పేట మొదలగు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి నర్సారెడ్డితో కలిసి ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమంలో ఎం.పి. డి.ఓ, ఎం.ఏ.ఓ, ఏ.ఈ.ఓ, దారిశెట్టి రాజేష్, చీటీ వెంకట్రావు, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెప్యాల నర్సయ్య, సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ సుధవేణి శ్రీనివాస్, జక్కని గణేష్, కొమ్ముల మోహన్ రెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, గడ్డం పద్మ జలందర్ రెడ్డి, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీ సీతా రామస్వామి జాతర

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు శ్రీ సీతారామస్వామి జాతర వైభవంగా జరిగింది. ఉదయం నుండి గ్రామంలోని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వయంభూ వెలిసిన శ్రీ సీతా రామస్వామి కొండపైకి ఎక్కి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం శ్రీ సీతా రామస్వామి ఉత్సవ విగ్రహాలను శావలో ఊరేగింపుగా తీసుకు వచ్చి కొండచ్చుట్టు ప్రదక్షణగా వెళ్ళగా గ్రామంలోని ఎడ్లబండ్లు, వివిధ వాహనాలు కొండ చుట్టూ తిరిగాయి. సీతా రామస్వామి శావ ముందు హనుమాన్ దీక్షస్వాములు చప్పట్లతో నృత్యాలు చూపరులకు కనువిందు చేశాయి. అనంతరం మండపంలో శ్రీ సీతా రామస్వామి ఉత్సవ విగ్రహాలు కొలువై ఉండగా భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## అంగన్వాడి పోషకాహారాన్ని వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి**



బాలింతలు, గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని తీసుకొని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. శుక్రవారం భూషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చిరుధాన్యాలతో అనుబంధ ఆహారం తయారు చేసి ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అందరికీ అజయ్ మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అంగన్వాడీలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ, సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్లు లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొలాసలో లక్ష్మీ సరస్వతి హావనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో శనివారం యజ్ఞం నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్, చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. ప్రతి పౌర్ణమి నాడు హెూమ యజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తానున్నామని స్వరూప అన్నారు. శ్రీమాన్ నంబీ వేణుగోపాలచార్య కౌశిక మంగళసాషణమూలచే బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ పర్యవేక్షణలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతి హావనం పౌర్ణమి సందర్భంగా నేడు ఉదయం 9గంటల నుండి 12 వరకు కార్యక్రమం ఉంటుందని స్వరూప వివరించారు. భగవత్ బంధువులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రలు కాగలరని స్వరూప కోరారు.

## జిమకాన్ ది 25లో పాల్గొనండి

**- ఎమ్మెల్సీ ఎల్. రమణను ఆహ్వానించిన ఐఎంఏ బాధ్యులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి జిమకాన్ ది 2025 వైద్య సదస్సులో పాల్గొనాలని ఎమ్మెల్సీ రమణ ను జగిత్యాల ఐఎంఏ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈనెల 27న జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో మొదటి జిమకాన్ ది 2025, అన్యువల్ మెడికల్ కాన్ఫరెన్స్ స్థానిక విరుపాక్షి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఐఎంఎ అధ్యక్షుడు గూడూరు హేమంత్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్సీనీ ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ డాక్టర్ కోటగిరి సుధీర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ నవీన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం

**- అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ. భారతి**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం సాధ్యమని అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ.భారతి అన్నారు. పోషక పక్షంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ 2 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలపై ఆమె పరిపూర్ణ అవగాహన కల్పించారు. స్థానిక ఆహార పదార్థాలు మనకు చౌక ధరలో దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలని సీజనల్ పండ్లు కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, ఆశాలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుక వస్తాం

**- ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాటం కొనసాగిస్తాం**

**- టీయూడబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని, ఇండ్లు ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ఐఎంఏ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామంటూ ఆయా ప్రభుత్వాలు హామీ ఇస్తున్నాయే గానీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు ఇస్తామని, పూర్తిస్థాయిలో అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు హెల్త్ కార్డులను అందజేస్తామని, ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రకటించాయి. కానీ ఇప్పటివరకు జారీ చేసిన హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేయడం లేదని, దశాబ్ద కాలంగా ఇళ్ల స్థలాలు ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని



ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే దశల వారీగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ప్రయాణించేందుకు ఉచిత సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రెస్ అకాడమీ ద్వారా ఇస్తున్నటువంటి లక్ష రూపాయల ఎక్స్రేషియాను 5 లక్షలకు పెంచాలని, అనారోగ్యం బారిన పడుతున్న జర్నలిస్టులకు ఇస్తున్న 50 వేల ఆర్థిక సహాయాన్ని రెండు లక్షలకు పెంచాలని తీర్మానించారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సత్వరమే జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, రైల్వే శాఖ ద్వారా గతంలో ఉన్న జర్నలిస్టులకు రాయితీ పాసులను పునరుద్ధరించాలని తీర్మానించారు. ఈ నెలాఖరు లోగా మండల పట్టణ కమిటీలను నియమించి వచ్చే నెలలో జిల్లా మూడవ మహాసభను నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, రాష్ట్ర మఫిషియల్, వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సామల హరికృష్ణ, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ దాసు అశోక్, పాలకుర్తి విజయ్ కుమార్, పోత రాజు సమ్మయ్య, సాదుల సుగుణాకర్, పొన్నం శ్రీనివాస్, జిల్లా సహాయ, సంయుక్త కార్యదర్శులు ముత్యాల నరసయ్య, కొమురవెల్లి భాస్కర్, సురభి శ్రీధర్, బాలే శివప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బయ్యాగాని శ్రీనివాస్, ఆకుల రమేష్, కొండ లింగమూర్తి యాదవ్, పులిపాక రామకృష్ణ, గాదె బాలయ్య, గిరవేణ రాకేష్, జ్యోతుల ప్రవీణ్, ఇజగిరి సమ్మయ్య, మహమ్మద్ యూసుఫ్, మంద మహేందర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, పెద్దపల్లి, ధర్మారం మండల అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు, తిరుపతి రెడ్డి, కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల సురేష్, తదితరులు హాజరయ్యారు.

# ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రపంచంలో బలమైన శక్తిగా మారిందని పెద్దపల్లి బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచంలోనే అగ్రదేశాలతో పోటీపడుతూ భారతదేశాన్ని ముందుకు నడిపిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రాలనలో ప్రపంచ దేశాలు భారతదేశాన్ని చిన్నచూపు చూసేవని కానీ బిజెపి అధికారంలోకి రాగా నరేంద్ర మోడీ



పాలనలో భారతదేశ తో సాన్నిహిత్యాన్ని పెంచుకోవడానికి ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయని తెలిపారు. మోడీ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డులను కైవసం చేసుకోవాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. భారతదేశంలో మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగా చక్రధర్ రెడ్డి, ఠాకూరు రాంసింగు, అల్లంకి ప్రకాష్, మౌటం నర్సింగ్, శివంగారి సతీషు, బెజ్జంకి దిలీప్ కుమార్,పరస సమ్మయ్య వెల్లంపల్లి శ్రీనివాస్ తుడి రవి,మంతెన కృష్ణ, గణవేన రాజేందర్, మోర మనోహర్, చాత రాజుల నరేష్, గోపి, కొమురి శెట్టి రమేష్, మల్లారెడ్డి, సందీప్, పిట్టల వినయ్, జెట్టి రాజు, ముత్యాల సంతోష్, జాపతి రాజేష్ రామగిరి అఖిల్, కుక్క వంశీ, ఠాగూర్ సతీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**- మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారతమాత ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి లు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ,



మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజ్యమల్లు,గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు ఆయా పార్టీల నాయకులు ఆడెపు రాజు,మాదాసి సతీష్,పొట్యాల మొండయ్య,మొగిలి సదానందం, తూండ్ల రాజయ్య,దుబ్బాక శంకరయ్య,యువత నాయకులు రాణవేన క్రాంతి, జంగ శ్రీనివాసరెడ్డి,ముల్కోజు వెంకటేశ్వర్లు,మెట్టు శ్యామ్,పాల రాజేశం, గోలి సుధాకర్,కానుగంటి రాజేందర్,మోటం రాజశేఖర్,ఎండి రఫీ,చిన్న స్వామి,నరేష్,సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్ర వారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమర్ నగర్ చౌరస్తాలో జ్యోతి రావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బుతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పు రాజు, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, భూషణవేణ సురేష్ గౌడ్, టి.సుభాష్ రావు, నెత్తట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, ఎడవల్లి శంకర్, భీమోజు సురేందర్,మారుపాటి రవి,శ్రీనివాస్,నూగిళ్ళ వీరేశం, నక్క సంతోష్,ముక్కెర రాజేశం,ఈర్ల నరేష్, డివిఎస్ మూర్తి,తాళ్ల కళ్యాణ్,అట్ల సమ్మయ్య, రామగిరి రాజమౌళి, పడాల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న ఏఐఎఫ్‌బీ నేతలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ చేపట్టిన ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ధనికులు మరింత ధనికులుగా,పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్య,ఉపాధి రంగాల్లో అవకాశాలు లేక యువత వలసలు వెళ్తున్నారని,అధిక ధరలు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఏఐఎఫ్‌బీ పార్టీ ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్చ్‌లో ఏఐఎఫ్‌బీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌తో పాటు కళ్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**సూర్య మంథని**



మంథని ఆర్టీసీ డిపోలో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రయాణికులు మెరుగైన ప్రయాణం సౌకర్యం కోసం తమ సమస్యలు, సలహాలు, సూచనలు తెలియ జేయవచ్చునని డి ఎం పేర్కొన్నారు. కావున ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకునేందుకు 9959225923 పోన్ నెంబర్‌ను సంప్రదించాలని డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు.

## జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం రోజున అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు కవ్వంపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే పూలే 198 వ జయంతి వేడుకలు జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు చదువు తోనే సమాజం లో మంచి విలువలు వస్తాయి అని, చదువు ద్వారానే పేదరికం దూరం అవుతుంది అని నొక్కి చెప్పిన మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులర్పించారు ఎంతో మంది పేదలకు సహాయం అందించిన మహానుభావుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి చంద్రయ్య, కవ్వంపల్లి దుర్గయ్య, కొండయ్య, శ్రీనివాస్, ప్రకాశ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేం

## - అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే
## - మహనీయుల ఆలోచన విధానం అర్థమయ్యే వరకు మా పోరాటం
## - పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్బంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు



చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ఇంకా పందులు కూడా ఉండలేని గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని, తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99 శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని, గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కానీ ఈనాడు తమ ఆకలి, హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని, ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించ కుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ధ్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆకలి తీర్చడం కోసం అంబేద్కర్ అందించిన ఓటు విలువ తెలిపేందుకు తుదిశ్వాస వరకు తన పోరాటం కొనసాగుతుందని అన్నారు. మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణం ఎంతో పుణ్యం శ్రేష్టకరం

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



శ్రీ రామాలయ నిర్మా ణం ఎంతో శ్రేష్టకర మని, ఎంతో పూర్వజన్మ పుణ్య సుకృతమని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో గ్రామస్తులు రామాలయ నిర్మా ణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సారయ్య గౌడ్ భూమి పూజలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి ఆచంద్రార్కం ఆదర్శప్రాయుడని, ఆయన నడిచిన బాట సమస్త మానవాళికి ఎంతో ఆదర్శం అన్నారు. శ్రీరామచం ద్రుడు కొడుకుగా, శిష్యునిగా, తండ్రిగా, భర్తగా, పాలకుడిగా ఆయన నడిచిన విధానం ప్రపంచానికే ఒక్క గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. ఆ రామచంద్రుని ఆలయ నిర్మాణం ఈ గ్రామానికి ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరిగే విధంగా ఉంటుందని, ఆలయ నిర్మాణం కోసం సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ నిర్మాణాన్ని గ్రామస్తులు కలిసికట్టుగా పూర్తిచేసి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తిరుగులేని శక్తిగా బీజేపీ అవతరించింది

**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్రంలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించిందని కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గూడూరు జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 44 సంవత్సరాలుగా బిజెపిని అడ్డుకోవాలని చూసిన అనేక రాజకీయ పార్టీలు కనుమరుగ య్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భయపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాబోయే సర్పంచులు బిజెపి పార్టీ నాయకులే అవుతారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గ్రామాల్లో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముల్కోజ్ వెంకటేశ్వర్లు, ఎండి రఫీ, ఓర్పుల శ్రీనివాస్, దొమ్మని అశోక్, సిరిపురం రమేష్, సిద్ధం వైకుంఠం, దండవేన రమేష్, మహేందర్ చారి, సంఘ గట్టయ్య,నరేష్, సారయ్య, గడ్డం అనిల్ కుమార్, గంప శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపూలే 198 వ జయంతి వేడుకలను డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రావు,యువజన సంఘాల మండల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి, బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం,ఏనుగుల లింగన్న, ముత్తక్క, ప్రజా సంఘాల జిల్లా నాయకులుగన్నేరం నర్సయ్య,ఎమ్మార్ పి ఏస్ రాష్ట్ర నాయకులు గుండ్రేడ్డి రాజు మాదిగ,జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య, మండల ఏమ్మార్ పిఎస్ అధ్యక్షులు మంద రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్ మాదిగ,దళిత సంఘాల నాయకులు కాసుపాక శంకర్, కాసుపాక రాములు,బిగుళ్ల విజయ్,గజ్జల శేఖర్,ఎర్ర బాలకిషన్,మల్లమారి బాబు,మాంకాళి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సహకారంతో బోర్ నిర్మాణం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పోత్తూరు గ్రామంలో కేంద్రహెూం సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ సహకారంతో గుంటి మహేష్ ఆధ్వర్యంలో పోత్తూరు పోచమ్మ గుడి వద్ద బోరు వేసి బోర్ మోటార్ బిగించిన్నట్లు తెలిపారు. ఆలయం కు వచ్చే భక్తులకు సౌకర్యం వుంటుందన్నారు. సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూతుఅధ్యక్షులు చక్రాల కార్తీక్, గుంటి అనిల్, ఆకుల రాజు, రాజమల్లు, లక్ష్మయ్య, బక్కయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేసిఆర్, కేటీఆర్ వలననే సిరిసిల్ల ఆపెరల్ పార్కులో టెక్స్ కోర్టు ఫ్యాక్టరీ ఏర్పాటు జరిగిందని సిరిసిల్ల భారత రాష్ట్ర సమితి నాయకులు కెసిఆర్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. 1500 మందికి ఉపాధి కల్పించే దిశగా 2022 సంవత్సరంలో అప్పటి చేనేత జోలి శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో 7 ఎకరాల స్థలములో టెక్స్ పోర్టు ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాల పాటు నిర్మాణం పూర్తి చేసుకొని ఇప్పుడు ప్రారంభం జరుగుతుందని దీనిని హర్షిస్తూ పట్టణ బిఆర్ఎస్ నాయకులు స్థానిక నేతన్న చౌరస్తా వద్ద తపాసులు పేల్చి కెసిఆర్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ కెసిఆర్ కేటీఆర్ చొరవతోనే ఇక్కడి కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా 2022 సంవత్సరంలో టెక్స్ కోర్టు ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. బెంగళూరులో ఏర్పాటు చేస్తే ఈ ఫ్యాక్టరీని కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపి సిరిసిల్ల ప్రాంతంలో ఏర్పాటు చేసే దిశగా కృషి చేశాడని గుర్తు చేశారు. ఆపేరాల్ పార్కులో నిర్మాణాలు పూర్తయిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి,పట్టణ ప్రధాన కార్యదర్శి మాన్య రవి,ఉపాధ్యక్షుడు సత్తార్,మహిళా అధ్యక్షురాలు బత్తుల వనజ, నాయకులు సబ్బని హరీష్,గుండ్ల పెల్లి పూర్ణచందర్,దార్ల సందీప్, కంచర్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్ట గ్రామంలో పర్యటించిన బీ జే పీ నాయకులు

**సూర్య ఎలిగేడు**



గావ్ చలో బస్తీ చెలో కార్యక్రమంలో భాగంగా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో శుక్రవారం రోజున బీ జే పీ పార్టీ నాయకులు విస్తృతంగా తిరిగి గ్రామ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దళిత వాడల్లో తిరిగి దళితులతో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ జిల్లా నాయకులు నారాయణ స్వామి, మల్లేశం, జగనాథ రావు, అంజయ్య, తిరుపతి, పరుశురాములు గౌడ్, రాజేశ్వర రెడ్డి అనిల్, రాజశేఖర్, సంపత్, రాయపాక అఖిల్, సత్యం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమే

# జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

## - బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రశ్నార్థకం - ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వందలాదిగా జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గంలోని గడప గడపకు పాదయాత్రను నిర్వహిస్తామన్నారు. గత



పది ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని. మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్,వెలిచాల తిర్మల్ రావు, రాజగోపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పడ్నాల రాజన్న,తాళ్ళ శ్రీనివాస్,రామిడి రాజిరెడ్డి,బుర్గ గంగన్న,దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, వెముల అంజి,ఎస్సి సెల్ అధ్యక్షులు కొలెపాక స్వామి, ఓడ్నాల యగ్నేష్, రోమల రమేష్, కర్ర విద్యాసాగర్ రెడ్డి,సత్తు కనుకయ్య,రెండ్ల శ్రీనివాస్, మంత్రి మహేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం, దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, ముచ్చె శంకర్, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, పెద్దోళ్ల రాజేశం, రామంచ రాజు, ప్రభాకర్, ఆనంద్, కరీం, దోమకొండ మహేష్, పిట్టల మల్లేశం,నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామి, కముటం శ్రీనివాస్, రొండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టిఎస్ఓ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుభి

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక వావిలాలపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఇటీవల వెలువడిన ఎన్టిఎస్ఓ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారని స్థానిక కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ చైతన్య పాఠశాల మన వావిలాలపల్లిలో ఏర్పాటు చేయడం చాలా బాగుందని అదేవిధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తూ సమాజంలో మంచి భవితగా ఎదగాలని ఇంకా మునుముందు ఎన్నో విజయాలు సాధించాలని ఇలాంటి పాఠశాలలో విద్యార్థులు చదువుకోవడం వల్ల మంచి ఉన్నత స్థాయికి ఎదిగవచ్చని పేర్కొన్నారు.ఏడవ తరగతికి చెందిన రిత్విక్ వర్ధన్ మొదటి బహుమతి ట్యాబ్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్, ఆరవ తరగతి



చెందిన విశ్వతేజ రెండో బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్, 9వ తరగతి చెందిన అక్షిత, నాలుగో తరగతికి చెందిన శివన్స్ మూడవబహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్, నాలుగవ తరగతి చెందిన సాయి క్రిష్ నాలుగో బహుమతి, గోల్డ్ మెడల్,మెరిట్ సర్టిఫికెట్ మూడవ తరగతి చెందిన భవిష్య, ఎనిమిదవ తరగతి చెందిన సత్య తేజ, ఐదవ బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ పరీక్షలో 165 విద్యార్థులు పాల్గొనగా 111 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గంగుల కమలాకర్ చేతుల మీదుగా బహుమతులను అందించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల ఏజీఎం ముద్ర కోల రాజు విద్యార్థులను ఉద్దేశిస్తూ కేవలము పాఠశాల స్థాయిలోనే కాకుండా నేషనల్ లెవెల్ పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు తమ సత్తా చాటారని, ఈ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల, కోఆర్డినేటర్ ప్రవీణ్, మమత, డీన్ శ్రీధర్, ఇన్చార్జెస్ శిరీష, శ్రీజ, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ ఒలంపియాడ్ ఇంచార్జెస్ వెంకటేష్, రమ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శుక్రవారం సభ సందర్భంగా అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామంలో శుక్రవారం సభా కార్యక్రమంలో భాగంగా మహిళలు, గర్భిణీలకు, బాలింతలకు కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీలు, తల్లులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాహారం ఎంత అవసరమో చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల గురించి వివరించారు. పురుషులకు కూడా ఇది తెలిసి కుటుంబం మొత్తానికి మేలు జరగాలని చెప్పేందుకు ప్రత్యేకంగా పురుషులతో వంటలు నిర్వహించి అవగాహన కల్పించారు. తర్వాత మహిళ సాధికారిక కేంద్రం నుండి కవిత మాట్లాడారు. మహిళలు తమ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు ఎలా ఉపయోగించుకోవాలో, ఉపాధి అవకాశాలు ఎలా పొందాలో వివరించారు.బాలల పరిరక్షణ విభాగం నుండి రమేష్ పాల్గొని మిషన్ వాత్సల్య పథకం సేవలు వివరించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి ప్రభుత్వమిచ్చే మద్దతు గురించి వివరించారు.చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే లేదా మనం గమనించినా వెంటనే 1098కి ఫోన్ చేయాలని చెప్పారు.సోషల్ మీడియా వాడకంపై జాగ్రత్తలు, అందులో ఉండే ప్రమాదాల గురించి కూడా చర్చించారు. యువత ఆ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం సందర్భంగా ప్రీ-స్కూల్ మేళా, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు ప్రత్యేకంగా పోషకాహారం అందిస్తూ, తల్లిదండ్రులకు అవసరమైన సమాచారం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, స్వరూప, సరోజ, ఆశాలు అరుణ, విజయలక్ష్మి గర్భిణీలు,బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని కేంద్ర గ్రంథాలయంలో సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పాల్గొని నివాళులు అర్పించి నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినటువంటి కొత్త రేషన్ కార్డుల అప్లికేషన్‌లను అధికా రులు పరిశీలించినారు. ఇట్టి కార్య క్రమంలో ఏఎస్ఓ బుచ్చిబాబు, డిటిసిఎస్ సురేందర్, ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, గ్రామ కారోబార్ మాధవరావు, జూనియర్ అసిస్టెంట్ ఎల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతీరావ్ పులేకు నివాళులు అర్పించిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**

సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ పులే 131వ జయంతి సందర్భంగా కోతి రాంపూర్‌లో ఆయన విగ్రహానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించినారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

BAJARU MALLAIH (old Name) R/o., H. No: 5-104, RamaJipet (v), Raikal (m), Karimnagar, T.S, have Changed my name as BAIRI MALLAIAH (New name) S/O GANGAREDDY.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు 6.07 కోట్ల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆడబిడ్డల వివాహం కోసం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన మంచి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సంతోషదాయకమని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్టుగా ప్రతి ఆడబిడ్డకు చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని, తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, పలువురు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కల్వలలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**- నాటుసారా, బెల్లం పానకం ధ్వంసం**

**సూర్య, వీణవంక/శంకరపట్నం**



నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన శంకరపట్నం మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో దాడులు నిర్వహించగా శివరాత్రి మల్లయ్య అనే వ్యక్తి వద్ద 2 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200)లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్, సంతోష్, సాయి, కాసింబి, కమలుద్దీన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం రోజు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ 8 వ డివిజన్ అలుగునూరులో పర్యటించారు. శ్రీ రాజరాజేశ్వరి ఆలయం సమీపంలో నగరపాలక సంస్థకు చెందిన 85 లక్షల సాధారణ నిధులతో ఎమ్మెల్యే సత్యనారాయణ, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే, కమీషనర్ ఆదేశించారు.కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ డివిజన్‌లోని పలు ప్రజా సమస్యలను అడిగి తెలు సుకొని వాటి పరిష్కరించేందుకు చర్యలు తీస్కుంటామని హామీ ఇచ్చారు. అలుగునూరులో దృష్టికి వచ్చిన సమస్యలను వేగవంతం పరిష్కరించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాతవాహన అర్బన్ డెవలప్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన
# మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే..

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం**

**- జ్యోతిభా పూలె స్పూర్తి తో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు**

**- మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్య ంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు.సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం



చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు.అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపి స్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేం దుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయ కులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు.

# ఆధునిక వైతాళికుడు జ్యోతిబాపూలే

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- సిరిసిల్ల గాంధీ చౌక్ లో నివాళులర్పించిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆధునిక యుగ వైతాళికుడు , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు మహాత్మ జ్యోతిబాపూలే అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తి ప్రధాత అయిన మహాత్మా జ్యోతిభా పూలే 198 వ జయంతి సందర్భంగా సిరిసిల్ల గాంధీ చౌక్ లో మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుల గణన చేసి బీసీ లకు రాజకీయ,విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,సహచర మంత్రులు కలిసి ఎస్సీ వర్గీకరణ,బీసీ ల రిజర్వేషన్లు పెంచడం జరిగింద`న్నారు. ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ప్లీనరీలో తమ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశానికి తెలంగాణ దిక్సూచి గా ఉందని




మెచ్చుకున్నారన్నారు. సిరిసిల్ల పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం లేకపోవడం బాధాకరమన్న పొన్నం, వచ్చే పూలే జయంతి లోపు పూలే కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వచ్చే ఏప్రిల్ 11న విగ్రహానికి దండ వేసుకునే విధంగా ఉండాలని అన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోయే విధంగా' జిత్నే ఆబాది ఉత్నె ఇస్సేదారీ' అని పిలుపునిచ్చి ఆదర్శంగా నిలిచాడని పొన్నం పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ లో సామాజిక విప్లవం సృష్టిస్తామని ఆయన వెల్లడించారు.

## ఆన్లైన్ స్లాట్ బుకింగ్స్ విధానం రద్దు చేయాలంటూ డ్యాకుమెంట్ రైటర్ల నిరసన

**సూర్య గంగాధర**

రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఆన్లైన్ స్లాట్ బుకింగ్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలంటూ గంగాధర మండలంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహి ంచారు. డాక్యుమెంట్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆన్లైన్ విధానం అమలుతో తమ జీవనాధారం దెబ్బతింటు ందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్ చేయడమే లక్ష్యంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇది డాక్యుమెంట్ రైటర్లకు నష్టాన్ని తెస్తుందని, వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి




ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. సబ్ రిజిస్టర్లో ఆన్లైన్ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని, సమాచార లోపంతో అనేక రిజిస్ట్రేషన్లు ఆలస్యం అవుతు న్నాయని వివరించారు. ధరణి వ్యవస్థ పేరుతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఆన్లైన్‌లోకి వచ్చినా, ఇప్పటికీ సమస్యలు పూర్తిగా పరిష్కరించబడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సబ్ రిజిస్టార్ లో ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయడం అన్యాయమన్నారు. తాము చాలా కాలంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు కోరారు. ప్రభుత్వానికి గట్టిగా హెచ్చరిక ఇస్తూ, తమ జీవనాధారం నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం సబ్ రిజిస్టర్ లో ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంగం అధ్యక్షుడు తోట చంద్రయ్య, జనరల్ సెక్రెటరీ గంట కిషన్, ఆర్గనైజ్ సెక్రటరీ రమేష్, ట్రెజరర్ సూర్య ప్రతాప్, కమలాకర్, ప్రతాప్, అనిల్, అచ్యుత్, శ్రీనివాస్, మహేష్, హరీష్, యోనా, రాజశేఖర్, రఘు, తిరుపతి, గగన్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ నేడు ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రం, ఎల్ ఎం డి కాలనీ ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి కోసం ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం (12.04.2025) ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శిక్షణకు సంబంధించిన ప్రణాళికపై శుక్రవారం అధికారులతో కార్యాలయంలో చర్చించారు. MOWO ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుండి 45 ఏళ్ల లోపు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు 60 రోజులపాటు ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ఉంటుందని అన్నారు. అనుభవజ్ఞులైన మహిళ ఇన్స్ట్రక్టర్లతో శిక్షణ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణానంతరం వారికి డ్రైవింగ్ లైసెన్స్ అందజేయాలని అన్నారు. శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందేలా ఆటో కొనుగోలు చేసుకునేందుకు రుణం వచ్చే మార్గాలను, ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను గురించి సూచించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, మెప్మా పీడీ వేణుమాధవ్, మహిళ ప్రాంగణం మేనేజర్ సుధారాణి పాల్గొన్నారు.



## సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పూలే జయంతి సందర్భంగా మండలంలోని అర్నకొండ గ్రామంలో వారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిబా పూలే కుల వివక్ష,లింగ అసమానతల వంటి సామాజిక అన్యాయాల గురించి పోరాడాడని అన్నారు.భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కొట్టే అశోక్, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి,వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, తోడేటి డేవిడ్, ముద్దసాని రంగన్న,కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల కుమార్, జక్కుల అనిల్, గడమల గంగారం, చిలుముల స్వప్న, మచ్చ రమేష్, సొమిడి శ్రీనివాస్, గర్షకుర్తి సునీత, ఇరుకుళ్ళ సంతోష్, మారం శ్రీనివాస్,పెద్ది రాజేందర్, నిట్టు వేణు, చీకట్లగంగరాజు, కోలాపూరి శ్రీకాంత్, ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్ పాల్గొన్నారు.

## మామిడాల పల్లి వాసికి డాక్టరేట్ ప్రధానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన గుడిపాటి వెంకట్ రెడ్డి - అరుణ దంపతుల కుమారుడు నవీన్ రెడ్డి అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ అంజుమొని దేవి ఆధ్వర్యంలో పి.హెచ్.డి పూర్తి చేసి అధికారికంగా అస్సాం రాష్ట్రం గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. కాగా మామిడాల పల్లి గ్రామస్తుడు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి నవీన్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడి అభినందనలు తెలిపారు.



# బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిభాపూలే కు భారత రత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత లు కేంద్రప్రభుత్వాన్ను కోరారు. శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కు లో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ. కార్యక్రమంలో జ్యోతీభాపూలే ,సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్.రమణ, టి.జీవన్ రెడ్డి,దావా వసంత లు మాట్లాడుతూ పూలే మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రగతి భవన్ కు మహాత్మా



జ్యోతిరావు పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చారన్నారు. మహిళా సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు రూ.500 గ్యాస్ సిలెండర్ పథకాలు అమలు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో వెనుకబడిన కులాలకి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించిన విధంగా అమల్లోకి తీసుకు రావాలన్నారు.పూలే జయంతి రోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని,కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. పూలే దంపతుల విగ్రహాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ,రాష్ట్ర నేత మానాల కిషన్,బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండ బేరి నరేష్,బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాల్లు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,బైరి రాధ, ములస్తం శివ ప్రసాద్,జాజాల రమేష్, పి.హన్మంత్ రెడ్డి,కొక్కు గంగాధర్,ముఖేష్ ఖన్నా,చింతల గంగాధర్,తిరుపురం రాం చందర్,పెండెం చిన్న గంగాధర్,సంజయ్ సామ్రాట్,రాపర్తి రవి,పూసాల అశోక్ రావు,వెల్మల ప్రకాష్ రావు,పుప్పాల నర్సింగ రావు, దుమాల రాజ్ కుమార్, జిల్లా,డివిజన్,వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జ్యోతిభా పూలే ఆశయ సాధనకి యువత ఉద్యమించాలి

**- బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



సంఘ సంస్కర్త ,సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిభా పూలే ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలని బి సి యువజన సంఘం తెలం గాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ స్థానిక పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో జయతి ఉత్సవాలను ఉద్దేశించి పిలుపు నిచ్చారు. శుక్రవారం మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహి ంచారు. అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యా వికాసం వర్ధిల్లాలని, సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తన జీవిత కాలం ఎనలేని కృషి చేసిన మహనీ యులు మహాత్మ జ్యోతిభా పూలేఅని కొనియాడారు. ఆడ పిల్లల విద్యాభ్యాసం కోసం వారి సతీమణి సావిత్రి భాయి పూలేను ఈ దేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యురాలుగా అందించిన మహోన్నత మూర్తి పూలే అని గుర్తు చేశారు పట్టణములో జ్యోతిభా పూలే సావిత్రి భాయ్ పూలే పుణ్య దంపతుల విగ్రహ ఏర్పాటుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రామకృష్ణ డిగ్రీ,పి జీ సంయుక్త కళాశాలల ప్రిన్సిపాల్ బిజ్జారవు ప్రవీణ్ కుమార్ రాజు రాజ్ కుమార్ నవీన్ సాయిరాం నాగభూషణ్ నరేందర్ మహేష్ శ్రీనివాస్ గణేష్ గంగా లక్ష్మి భార్గవి ఆసిమా రాజమణి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగి నది. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడునని నిర్వాహకుడు తెలిపారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. రవాణా సౌకర్యం కలదు. అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరు అని కోరారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్. వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ఆలయ అర్చకుల చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, సాయి రాణి, మహేశ్వరి, సంధ్య, అన్నపూర్ణ, విజయ, పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన

**జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కవితా రాణి, పద్మావతి లు మాట్లాడుతూ తినే ఆహార పదార్థాలలో రోజుకు ఒక పూట చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహన కల్పించారు.పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ గురించి తల్లులకు కవిత రాణి, పద్మావతి లు అవగాహనా కల్పించారు. ఆహార పదార్థాలు, చిరు దాన్యాలు ఉపయోగించి వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎం మాదేశి శిరీష, హేమలత,గ్రామ కార్యదర్శి తొగిటి వేణు,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ అరుణ, జయమాల, మమత,శాంత,స్రవంతి,ఆశ వర్కర్లు మంజుల,గంగనర్సు,మమత, తులసి,శంకరమ్మలు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి**


**సూర్య,రాయికల్**



కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్య కర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఇట్టి విషయాన్ని గ్రామ గ్రామాన బిజెపి కార్యకర్తలు చాటి చెప్పాలని అన్నారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామస్తుల నుండి పలు సమస్యలను ఆమె తెలుసుకున్నారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలోని పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలోని సీనియర్ నాయకులను,కుల సంఘాల నాయకులను కలిసారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులను,ఎమర్జెన్సీ సమయంలో,కర సేవాలో పాల్గొన్న నాయకులను సన్మానించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి,గ్రామంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మంచినీటి సరస్సు వద్ద స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి,పరిసరాలను శుభ్రం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యంరెడ్డి,పార్టీ ఉపాధ్యక్షులు కోల శంకర్,నాయకులు సాయి రాజు,నరేందర్,రాజు, వట్టిమల శీను,బంటి,కంటే భూమేష్,ఎనుగంటి నాగరాజు,ఇద్దం గంగారెడ్డి,ఆర్మూరు నరేందర్,ఎర్ర రెడ్డి,గడ్డం మల్లారెడ్డి, గుర్రు మల్లారెడ్డి,చిట్యాల లక్ష్మణ్,శ్రీనివాస్ గ్రామ నాయకులు,మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పులే జయంతి ఉత్సవాలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



మహాత్మా జ్యోతి రావు పులే 198 జయంతి ఉత్సవాలను కోరుట్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నివాళి అర్పించిన అనంతరం , పులే గురించీ మాట్లాడుతూ పులే గొప్ప సంఘ స%శ%స్కర్త, అంటరానితనం, కులవ్యవస్త నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అని అన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ధరిశెట్టి రాజేష్ , మాజీ కౌన్సిలర్ లు పెద్ద సత్యం, సునీల్,మురళీ, పొట్ల సురేందర్, నగేష్, అతీక్ ,అన్వార్, రహీం పాషా, ఆనంద్,పట్టణ మండల బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## ఈ నెల 14 న అంబేద్కర్ 134 వ జయంతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఈ నెల 14 న సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ఉన్నతాధికారులు, దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం 28 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 28 లక్షల 3 వేల 248 రూపాయల విలువైన చెక్కులను తాహసిల్దార్ రవికాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,తాహసిల్దార్ కదార్ల రవికాంత్ నాయబ్ తహసిల్దార్ ఎల్ల అనిల్, ఆర్ఐ రాజేశ్వరి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ గూడ రాంరెడ్డి, అందుర్తి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్ లు తిరుపతి పోలోజు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాజుల విజయ్,గెల్లు శ్రీనివాస్,పూదరి రమేష్, వద్యాపురం రవి, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా హనుమాన్ శోభాయాత్ర

**సూర్య ఎండపల్లి**



చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని మండలంలోని ఉండేడ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తులకు కనువిందు చేసింది. చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉండేడ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజారి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామంలో శోభయాత్ర నిర్వహించగా హనుమాన్ మాల భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చి జై శ్రీ రామ్, జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించారు.

### ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ

# రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

**- జై భీమ్ జై సంవిధానపాదయాత్రలో జువాడి**

**సూర్య, కోరుట్ల రూరల్**

ఏఐసీసీ మరియు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని,కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు, నియోజకవర్గం పరిధిలోని జై బాపు.. జై భీమ్, కార్యక్రమంలో భాగంగా కల్లూరు, సర్పరాజ్ పూర్ మరియు మాధపూర్, గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ, బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరచడం అంటే యావత్



మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు,బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలనురెచ్చగొడుతుందాన్నారు, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సెల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, జనరల్ సెక్రటరీ రసూల్, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, మహేష్, అశోక్, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్, మాజీ సర్పంచ్ మల్లన్న, తిరుపతి రెడ్డి, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిసి వాడాల లచ్చన్న, మారంపల్లి భూమయ్య, రాజేష్, శంకర్,గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

**సూర్య, ధర్మపురి:**



బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు బోగ రమేష్ అధ్యక్షతన మహాత్మా జ్యోతి బాపూలే 199 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని గాంధీ కూడలిలో నిర్వహించిన ఈ వేడుకలలో పలువురు నేతలు మహాత్మ జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక విప్లవ తేజస్సు మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్ర ను అందరు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు స్తంభంకాడి శ్యాం, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, నాయకులు అయ్యోరి రాజేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, పిల్లి శీను, గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, సంగి శేఖర్, సంగి ఆనంద్, అప్పం తిరుపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు

## హనుమాన్ శోభ యాత్రలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో శు క్రవారం హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో శోభ యాత్ర నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ పాల్గొన్నారు.దీక్షా స్వాముల భగవాన్ నామ స్మరణ మధ్య పట్టణం మారుమోగిపోయింది.ఈ సందర్భంగా దీక్షా స్వాములకు వసంత పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్,రాయికల్ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,పట్టణ మండల కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,నాయకులు గంగారెడ్డి,హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## అంగాన్ వాడి కేంద్రంలో ఆహార పదార్థాల తయారి విధానంపై ప్రదర్శన

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పెగ్గెర్ల గ్రామ అంగాన్ వాడి కేంద్రం-1 లో శు క్రవారం పోషణ పక్షంలో భాగంగా వంటకాల తయారు చేయడంపై ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు అంగాన్ వాడి ఉపాధ్యాయురాలు నన్నపు లక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల , చిరు ధాన్యాలు ఉపయోగించి వాటి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడంపై పిల్లల తల్లులతో ప్రదర్శన చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పిల్లల తల్లులు బైండ్ల లతిక, కొడిగంటి హరిత, ఎడ్ల మేఘన, చెన్నవేని అలేఖ్య, కుంటాల లక్ష్మి, ఆశా వర్కర్ మ్యాకల కైర తదితరులు ఉన్నారు.

## హనుమాన్ స్వాములకు అల్పాహారం వితరణ.

**సూర్య, సారంగాపూర్**



సారంగపూర్ మండల కేంద్రంలో హనుమాన్ చిన్న జయంతి సంద ర్భంగా పాదయాత్రగా తరలి వెళు న్న అంజన్న స్వాములకు హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అల్పార వితరణ చేసిన సందర్భంగా నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి మండల అధ్యక్షు డు శోభన్,స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ కానిస్టేబుల్ గొల్ల రవి, నరేష్, శరణ్య,సేవా సమితి నాయకులు రెడ్డి యువజన సంఘం అధ్యక్షులుఉరుముల శరత్ రెడ్డి ఉరుమళ్ళ రాజేందర్ రెడ్డి మారం రవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య, ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని పాత గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన భక్తాంజనేయ (పాటి) స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తుల మధ్య కన్నుల పండుగగా నిర్వహి ంచారు. శుక్రవారం మూడవ రోజు చుట్టు పక్కల గ్రామాల భక్తులు హనుమాన్ మాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజారి ఈదులవాడ వినయ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రో చ్ఛరణల మధ్య యజ్ఞ యాగాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తాంజనేయ స్వామి (పాటి) హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్టాపన, శివలింగ ప్రతిష్టాపన, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు,హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు రాజుల రాజు,ముక్తి చందు లు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి శేష వస్త్రాన్ని అందజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు పునఃప్రతిష్ట కార్యక్రమం, యజ్ఞంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

**సూర్య, సారంగాపూర్**



సారంగపూర్ మండల నాయకపు గూడెం లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కొత్తూరి సత్తవ్వ ను కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పరామర్శించారు.సారంగపూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జాల కుంటమ్మ గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర రాంచం ద్ర రెడ్డి గారు ,లక్ష్మారెడ్డి, సత్యం రెడ్డి , గుడిశెట్టి రాజన్న , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అసాది హరీష్ , కోటి , మహేష్ , మండల యూత్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్ ,యువజన నాయకులు ,ఉపేందర్ , వెంకటేష్ , నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాదయాత్రగా వెళ్తున్న అంజన్న స్వాములను గమనించి వారి వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. స్వాములకు మజ్జిగ అందించారు.

## ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**

**సూర్య,రాయికల్**



వేసవి కాలం ఆరంభమైన దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారిని బి.ఎస్.లత సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు.శుక్రవారం రాయికల్ పురపాలక సంఘం కార్యాలయమును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే,రేషన్ కార్డుల సర్వే,ఎల్.ఆర్.ఎస్ ఫీజులు,5 శాతం రిబేటు వసూళ్ల గురించి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,తహసీల్దార్ ఖయ్యుమ్,ఎంపీడీఓ బి.చిరంజీవి, మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి,ఏ.ఈ.ప్రసాద్,టి.పి.ఓ ప్రవీణ్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ సురేష్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువజన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కవిత.

**సూర్య, సారంగాపూర్**



జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ జన్మదినం సందర్భంగా నిజా మాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు,నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ నగరం లోని ఆమె నివాసం లో ఎండబెట్ల ప్రసాద్ ఎమ్మెల్సీ కవిత ను జన్మదినం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసాద్ ను శాలువ కప్పి స్వీట్ తినిపించారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించినట్లు ప్రసాద్ తెలిపారు.ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారులు సాంబారి గంగాధర్, బైరి మల్లేష్ యాదవ్ ఉన్నారు.

## చిరుధాన్యాలతో ఆహార వంటలు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని హాజీపూర్ 2, బి. జె. సెంటర్లో పోషణ పక్షంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు కిశోర బాలికలకు చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు. చౌక ధరల దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించాలని సీజనల్ పండ్లు,కూరగాయలను తీసుకోవాలని అన్నారు. బాలామృతం యొక్క ప్రాముఖ్యతను గర్భి బాలింతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రేమలత, సూపర్వైజర్ ఏ.భారతి,అంగన్వాడి టీచర్లు సరిత, సునీత,పుష్పలత ఏఎన్ఎం శారదా,ఆశలు, ఆయాలు పాల్గొన్నారు.

## వి ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**సూర్య, కొత్తపల్లి**



చిన్న హనుమాన్ జయంతి ఉత్సవం చాలా విశిష్టమై నదని స్వామివారి నామాన్ని జపించిన వారికి అన్ని శు భాలే కలుగుతాయని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. వ్యవస్థాపకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరియు విఎన్ఆర్ ఫౌండేషన్, స్థానిక కరీంనగర్ లోని కొత్తపల్లిలోని రామాలయం ఆవరణలో హనుమాన్ దేవాలయం వద్ద కొండగట్టులో వైభవంగా నిర్వహింపబడే హనుమాన్ జయంతి సందర్భంగా విచ్చేసే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసే వాహనాన్ని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభించి ప్రజలందరికీ చిన్న హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దీక్షాపరులు, అభిమానులు పాల్గొన్నారు.

# నీళ్లు ఇయ్యక పంటలు ఎండుతున్నాయి: రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో సాగునీళ్ల లేక చేతికి అందించిన పంట రైతుల కళ్ళముందే నష్టపోయే దుస్థితి వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. చొప్పదండి మండలం రాగం పేటలో నీళ్లు లేక పంట నష్టపోయిన ప్రాంతాలను కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణుల తో కలిసి పరిశీలించి మాట్లాడారు. రాగంపేట గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు ఎల్లంపల్లి పైప్ లైన్ స్లోయిస్ ద్వారా 200 ఎకరాలకు , శనగకుంట,పుల్లయ్యకుంట వంటి



కుంటలు నింపడం ద్వారా దాదాపు 550 ఎకరాల భూమికి సాగు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉందన్నారు. స్థానిక బిజెపి నేత సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల పరిషత్ సమావేశంలో ప్రస్తావించినా ఎమ్మెల్యేకు, విన్నవించిన నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని విమర్శించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, ఆడిచర్ల రాజు మొగిలి సారయ్య,తోట కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, వీణవంక**

శనివారం వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్లలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9.30 గంటల నుండి 11.30 వరకు వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్క పల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాముల పేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

# భారతీయ జనతా పార్టీ పిలుపు గామ్ చలో బస్తి చలో

## - జిల్లా దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్

**సూర్య, గంగాధర**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గామ్ చలో బస్తీ చలో కార్యక్రమం శుక్రవారం జిల్లా దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్ ఆధ్వర్యంలో గట్టుబూత్కూర్ నుండి గర్షకుర్తి వరకు రెండు కిలో మీటర్లు పొడవున రోడ్డుకు అడ్డంగా ప్రజలకు ఇబ్బందిగా మారిన స ర్కార్ తుమ్మ చెట్లను ట్రాక్టరు సహాయంతో తొలగించిన్నట్లు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి చెట్లను తను స్వయంగా తొలగించారు. గట్టుబూత్కూర్ ప్రజలు ఈ కార్య్ర కమం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. రాత్రి పొలం వద్దకు గర్షకుర్తి కి వెళ్ళేవారికి చాలా ఇబ్బంది పడ్డ ప్రజలు బిజెపి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు మహేష్, కాంపెల్లి తిరుపతి, శ్రీకాంత్, శ్యామ్, రాజు గోవా,కొక్కుల శ్రీధర్ గుండా మనోజ్ గుండా కిరణ్ జాతరగొండ కుమార్ రాకేష్ నాగచైతన్య పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కు ప్రజలు నీరాజనం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఉస్మాన్ చౌరస్తా నుండి పాదయాత్ర ప్రారంభమై 33,34,35, 36,52,53,54 డివిజన్ల మీదుగా కలెక్టరేట్ రోడ్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్ర లో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెల్చాల రాజేందర్ రావు, నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎం డి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సారిలా ప్రసాద్, నేహల్,ఆ హేమద్, పొన్నం శ్రీనివాస్, అజ్మత్, కృష్ణ, ఖలీల్, వాడే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భక్తులకు వీనుల విందు చేసిన అయ్యప్ప గానామృతం

**సూర్య, జమ్మికుంట**




జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది శ్రీ అయ్యప్ప స్వామి ప్రచార పర్వంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో 50వ వేదికగా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ఎంచుకున్నారు అందులో భాగంగా ఉదయం 6:00 గంటలకు అఖండ భజన ప్రారంభమై సాయంత్రం 6:00 గంటల వరకు అఖండ భజన కార్యక్రమం కొనసాగింది ఇందులో సుమారు పరిసర గ్రామాల నుండి 12 భజన మండలి సభ్యులు పాల్గొని అయ్యప్ప స్వామి అఖండ గానామృతంతో వోలలాడించారు అనంతరం ఆలయంలో మహా దివ్య పడిపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యులతో పాటు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి బిజెపి లక్ష్యం

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్......**



గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని కరీంనగర్ రూరల్ మండలం బిజెపి అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చర్లబుద్దూర్ గ్రామంలో పలువురు గ్రామస్తులతో కుల పెద్దలతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న వివిధ గ్రామాల అభివృద్ధి మొత్తం పూర్తిస్థాయిలో కేంద్రం ఇస్తున్న నిధులతోనే జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రమణారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రావణ్ రెడ్డి ,అమరేందర్, శ్రీనివాస్, గౌడ్ ,నాగేష్ మల్లేష్, సదయ్య ,అజయ్ ,రాజు, అంజయ్య ,సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో

# మహాత్ముల జయంతి ఉత్సవాలు

**సూర్య, కరీంనగర్ టౌన్**




శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ పిలుపుమేరకు స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు మాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదినిని పురస్కరించుకొని వ్యాసరచన, వాక్చత్వపు మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన ప్రజల కోసం, ఆడపిల్లలు చదువుకోవాలి అని కుల వివక్షణను అంతమొందించడానికి పాటుపడినటువంటి గొప్ప మానవతా మూర్తి జ్యోతిరావు పూలే అని తెలిపారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కూడా ఈ నెల 14 సోమవారం నాడు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్ బీ మహేష్ ఏ సి ఓ బి.సంపత్ కుమార్ ఏవో బి.శ్రవణ్ కుమార్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళులు

**సూర్య, కరీంనగర్**



సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ లో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద వారి చిత్ర పాఠానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటానికి పునాది వేశాడని బహుజనులకు విద్య మరియు సమానత్వం కోసం అదేవిధంగా మహిళల హక్కుల కోసం వారికి అన్నిరకాల ప్రోత్సహి ంచడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, వారల శ్రీనివాస్, కలర్ సత్తన్న, కొడూరి పర్వరం గౌడ్, కర్రె పావని, శ్రీలత, జక్కం సంపత్, కల్వ మల్లేష్ యాదవ్, తూల భాస్కర్ రావు సర్వేశం, కర్రె శ్రీనివాస్, పొన్నం అనీల్ గౌడ్ శ్రీనివాస్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి

**సూర్య, కరీంనగర్**



మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పూలే జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కరీంనగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పూలే త్యాగాలను, సమాజానికి సేవలను గంగాడి కృష్ణారెడ్డి గుర్తుచేసుకొని మాట్లాడారు. సామాన్యుడిగా మొదలై, సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అంటరానితనం , కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు,ప్రవీణ్ రావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే కు ఘనంగా నివాళులు

# అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య, కరీంనగర్**



మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం%శ్% నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే 199 జయంతి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటపల్లి మురళి, గుమ్మడి శ్రీనివాస్, సుధాకర్ చారి , బీసీ అఖిలపక్ష నాయకులు సిరి శెట్టి రాజేష్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సుడా నిధులతో గ్రంథాలయ ప్లాట్ఫామ్ నిర్మాణముకు శంకుస్థాపన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం లోని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణలో సుడా నిధులతో వేసే సి సి ప్లాట్ఫామ్ యొక్క నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంట్రాక్టర్ లతో మాట్లాడి విద్యార్థులకు పాఠకులకు ఉపయోగపడే విధంగ నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శుక్రవారం జిఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని, వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా బి.సి లైజన్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి. హెచ్.వెంకటరమణ, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐలయ్య, నాగెల్లి సాంబయ్య, ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ, బి.వి. సత్య నారాయణ,




ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జీ-2 డివిజన్ లో....

ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యా లయంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి పూల మాలలు సమర్పించి జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు అందరూ కేక్ కట్ చేశారు. . ఈ కార్యక్రమములో ఏరియా బిసి లైజనింగ్ అధికారి వేణుగోపాల్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ఏరియా ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం (పర్సనల్) %d% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, యూనియన్ నాయకులు రాజరత్నం, అన్నారావ్, ఇతర నాయకులు, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### విటిసి కార్యాలయంలో.....

సెంటినరీకాలనీలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలను ఉద్దేశించి మేనేజర్ సుజిత్ కుమార్ మాట్లాడుతూ సమాజం కోసం పాటుపడిన మహానుభావుడు అని కొనియాడారు. భారతదేశంలోనే మొదటి సారి బాలికల పాఠశాల ఏర్పాటు చేసి బాలికలకు మరియు మహిళలకు చదువు నేర్పినటువంటి మహానుభావులు అని, కులవివక్షను రూపుమాపడానికి పోరాడిన వ్యక్తి, సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేసి దానికి నాయకత్వం వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3, ఏపీఏ ఏరియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ మార్త వీరన్న, విటిసి సిబ్బంది, శిక్షణార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాజీ ఎంపీ వినోద్ కుమార్ లు మాట్లాడుతూ..వెనుకబడిన కులాల ఆరాధ్య దైవమైన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు కరీంనగర్ నగరంలో ఒక పండుగ వాతావరణంలో జరుపుకున్నామన్నారు. వెనుకబడిన తరగతులకు చాలా అవకాశాలు రావాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగబద్ధంగా బీసీలకు సంఖ్యాపరకంగా రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే మరియు వారి సతీమణి సావిత్రిబాయి పూలే లకు భారతరత్న ఇచ్చి సత్కరించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, మాజీ కొత్తపెల్లి చైర్మన్ రుద్రరాజు, టిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సామాజిక ఉద్యమ కెరటం జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శీనన్న,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము బడుగు బలహీన వర్గాలకు దేశానికే చదువును అందించి బ్రిటిష్ ప్రభుత్వంచే మహాత్ముడు అన్న బిరుదు పొందిన మహాత్మ జ్యోతిబాపూలే వారి సతీమణి అయిన సావిత్రిబాయి పూలే విగ్రహాలు కలెక్టరేట్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెలిగేటి రాజశేఖర్,సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు,సిపిఎం నాయకులు నక్క దేవదాస్,బేజిగం సురేష్,కోడం శేఖర్ పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు,పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి పరామర్శించారు. రాయికల్ పట్టణంలో మాజీ ఎంపీటీసీ కైరం పురుషోత్తం మరణించగా వారి భార్య పిల్లలను పరామర్శించారు. అనంతరం పట్టణంలోని 10 వ వార్డులో లింగంపల్లి మహేందర్ మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రామాజీపేట గ్రామంలో రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి ఎనుగంటి రాములు తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి , కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురం నరసయ్య,దివాకర్ రెడ్డి,పొన్నం శ్రీకాంత్,నరసింహారెడ్డి,బత్తిని నాగరాజు,మచ్చ శేఖర్,గుండేటి ఆనంద్, రాజీవ్,కాశన వేణి రాజేష్, సిర్ప సంతోష్ ,రాంకీ గుర్రం మహేందర్ గౌడ్,మంద రమేష్,తంగేళ్ల రమేష్, ఆదిరెడ్డి,తిరుపతి, ఏనుగంటి రవి,రాజేందర్,మోహన్ రెడ్డి,రాజు రావు, హరీష్ రావు,సుధీర్ రెడ్డి,లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువజన ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాములకు పండ్ల పంపిణీ.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ విజయపురి కాలనీ కురుమ యువజన ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండగట్టుకు పాదయాత్ర పై వెళుతున్న అంజన్న స్వాములకు పండ్లు మజ్జిగ వాటర్ బాటిల్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిగుర్ల భగవాన్ రాజ్, దయ్యాల మహేష్, ఆది అంజయ్య, వొళ్ళెం శ్రీనివాస్, దయ్యాల రమేష్, దయ్యాల రంజిత్, మొగుళ్ల పోశాలు, సంబు మహేష్, కురుమ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 'ఖని' లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శు క్రవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజేష్ థియేటర్ సమీపంలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ముందుగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర, జాతీయ నాయకులు మైస రాజేష్, కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కేక్ కట్ చేశారు.



## అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే

**సూర్య, చొప్పదండి**

చొప్పదండిలో అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరు కాగా అతిథులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘ సేవకుడని, సామాజిక తత్వ వేత్త అని కొనియాడారు. కార్యక్రమంలో కల్లెపల్లి అరవింద్ మండల ప్రధాన కార్యదర్శి, కొత్తూరి మహేష్ ,మాచర్ల వినయ్, పెద్దెల్లి శ్రీనివాస్ గారు, సంబోజీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా కరీంనగర్ నగర పరిధిలో దారి మళ్లింపు చర్యలు

### - కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




హనుమాన్ జయంతి సందర్భంగా 12న శనివారంనాడు కరీంనగర్ నగరంలో నిర్వహించు వీర హనుమాన్ విజయ యాత్ర కొరకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకునే ముందస్తు చర్యలో భాగంగా దారి మళ్లింపు చర్యలు చేపట్టనున్నామని కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నుండి శోభాయాత్ర జరగనున్నందున నగరంలోని గాంధీ రోడ్డు, వైశ్య భవన్, రాజీవ్ చౌక్, సర్కిల్ కమాన్ రోడ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా, బస్టాండ్, తెలంగాణ చౌక్, ఐబి చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ విగ్రహం నుండి తిరిగి వైశ్య భవన్ వద్ద శోభయాత్ర ముగియనున్నది. యాత్ర జరిగే సమయంలో ఆయా మార్గాల్లో ఎటువంటి వాహనాలను అనుమతించబోమని టౌన్ ఏసిపి తెలిపారు. ముఖ్యంగా ఈచర్యల్లో భాగంగా హైదరాబాద్, వరంగల్ వైపు నుండి నగరంలోకి వచ్చే బస్సులు సిరిసిల్ల బైపాస్ నుండి కట్టరాంపూర్ మీదుగా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్, ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి బస్టాండ్ కి బస్సులను, ఇదే మార్గంలో వచ్చే కార్లు, మోటారు సైకిళ్ళు ఇతర చిన్న వాహనాలను మైసూర్ బేకరీ నుండి గణేష్ నగర్ మీదుగా అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్, ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి నగరంలోకి అనుమతించనున్నామని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు.

# బిసి నినాదంతో మారుమోగిన రామగిరి, కమాన్ పూర్ మండలాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో బీసీ నినాదం మారుమోగింది. రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఐక్యత కోసం కృషి చేసిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే కి దక్కుతుందన్నారు. బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించడంతో పాటు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకేశి రవీందర్, పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్, రోడ్డ శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో....



సెంటినరీ కాలనీ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో నిర్వహించగా రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్, కోట రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, బత్తుల రమేష్, మోత్కూరి అవినాష్ గౌడ్, ప్రవీణ్ నాయక్, చందు నాయక్, మాదాసి శ్రీనివాస్, కొత్తూరి మోహన్, భోగి ప్రకాష్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### కమాన్ పూర్ మండలం లో....

కమాన్పూర్ మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బోనాల వెంకన్న, బీసీ మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క రవీందర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంబటి కనకయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మణ్, గీసా సంపత్ కుమార్, యూసిపులల్లు, జంగాపల్లి రాజేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, మల్యాల నరేష్ గౌడ్, మానుక ఓదెలు, మట్ట నరసయ్య, జంగపల్లి రవి, చెప్పకుర్తి కనకయ్య, మాజీ వార్డ్ సభ్యులు సుంచు శ్రీనివాస్, కాసరవి, దాసరి శంకర్, కునమల్ల రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయండి

**- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి - గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య ధర్మపురి:**



ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ధర్మపురి నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ హెచ్ గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ పార్టీ పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25 సంవత్సరంలో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఈనెల 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోందని హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ... చలో కేశాపూర్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని కేశపూర్ గ్రామంలో ఈనెల 14వ తేదీన అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ ఉంటుంది అని మండల అంబేద్కర్ యువజన సంఘం, మండల మాల సంఘం సభ్యులు కరపత్రం విడుదల చేయడం జరిగింది, కావున ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలు , కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలు,అన్ని కుల సంఘాల సభ్యులు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అట్టి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా తెలియజేశారు. ఈయొక్క కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు శేఖర్ రుద్ర ప్రధానకార్యదర్శి ఆనంద్,మాలసంఘం మండలఅధ్యక్షులు కారంఇంద్రయ్య,ఉపాధ్యక్షుడు రవి, జాయింట్ సెక్రెటరీ వినోద్,దినకర్, శీను,దశరథం, నవీన్,మురళి నారాయణ,అజిత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభియాన్.

**సూర్య పాలకుర్తి.**



మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 0-6 సంవత్సరాల పిల్లల బరువులను తూకం వేశారు. కేవలం 0-6 సంవత్సరాల పిల్లల ఎదుగుదల కోసం పోషణ అభియాన్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పలువురు మహిళలు తమ పిల్లలను తీసుకొని వచ్చారు. అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఈ బాధ్యతలను అప్పజెప్పడంతో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల బరువు, ఎత్తు తో పాటు వారి జబ్బల చుట్టూ ఉన్న కొలతలను ఈ సందర్భంగా నమోదు చేశారు. చిరుప్రాయం నుండే పిల్లల ఎదుగుదల సరైన రీతిలో ఉండాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగింది. పోషకాహార లోపంతో పిల్లల ఎదుగుదల ఆగి పోకూడదని భవిష్యత్తు సమాజానికి ఆరోగ్యవంతమైన బాలలు అవసరమని ప్రభుత్వ ఆలోచనగా అధికారులు పేర్కొన్నారు. ఎలకలపల్లి లో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ విజయ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయా పంచాయతీ కార్యదర్శులు కూడా తమ పరిధిలో కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**సూర్య, వేములవాడ:**

వేములవాడపట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గుర్తుచేశారు. మహిళ విద్యకు సానుకూలత వ్యక్తపరిచి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. భారతీయ సామాజిక సంస్కర్తగా, విద్యావేత్తగా 19వ శతాబ్దంలోని ప్రజలను చైతన్యపరిచిన మహనీయత వ్యక్తి అని అభివర్ణించారు. అనంతరం సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశ మహోన్నత వ్యక్తి జ్యోతి పూలే జయంతి ఉత్సవాలు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డమీద శీను, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్, తడక రాజు బుర్ర మనిషిగౌడ్, జవ్వాది రాజశేఖర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల పని సమయాలను మార్చాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో కాంట్రాక్టు కార్మికుల పని సమయాలను మార్చాలని ఆర్జీ-3 సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎండతీవ్రత ఎక్కువ ఉన్నందున పనివేళలు మార్చాలని, ఉదయం 6.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మార్చాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.

## చిన్నహనుమాన్ జయంతి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న చిన్న హనుమన్ జయంతి ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను, భక్తులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని చెప్పారు, స్నానమాచారించే కోనేరు ను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా అలాగే మంచినీరు అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్ పి రఘు చందర్, సీఐ నీలం రవి కొండగట్టు ఆలయ అధికారులు , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట పోలీస్ కాస్టేబుళ్లకు పదోన్నతి.

**సూర్య. ఇల్లంతకుంట.**





ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామంచ తిరుపతి, మాల్యాల మోహన్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు.శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ ఇరువురికి పట్టీలు అంటించి శుభాకాంక్షలు తెలిపారు.పదోన్నతి మరింత బాధ్యత పెంచుతుందన్నారు. తిరుపతి, మోహన్ లకు సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు..

## పలు గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు, భూషణ్ రావు పేట పి ఎ సి ఎస్ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి లు ప్రారంభించారు. కలిగోట, అంబారి పేట, ఇప్పపల్లి, దుంపేట, దూలూరు గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరకు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెదలు సత్య నారాయణ, తొట్ల అంజయ్య,కాయితినాగరాజు, ఎండీ అజీమ్, కల్లెడ గంగాధర్, గోపిడీ ధనంజయ రెడ్డి,జవ్వాజి రవి, జవ్వాజి చౌదరి, చీటి జగన్ రావ్, బి ఆర్ ఎస్ నాయకులు నాగం భూమయ్య, వర్దినేని నాగేశ్వర రావు, గుండారపు గంగాధర్, చీటి విద్యసాగర్ రావు తదితరులు ఉన్నారు.

## అత్యాచారయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్.

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామంలో అభం శుభం తెలియని ఓ ఐదేళ్ల బాలికపై ఆదే గ్రామానికి చెందిన తిట్ల నవదీప్( 22) అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం సమయంలో అత్యాచార యత్నం చేశాడని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశామని తెలిపారు. శుక్రవారం నిందితుని పట్టుకుని సుల్తానాబాద్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఈ నెల 14 వ తేదిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134 వ జయంతి పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న జయంతి వేడుకలలో భాగంగా రామగుండం-3 %డ% ఆడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం జిఎం కార్యాలయం నందు నిర్వాహక కమిటీ సభ్యులు, ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగుల సంఘం



ప్రతినిధులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్.క్లబ్ నందు బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి వేడుకలకు అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్టోటు జిఎంలు బండి సత్య నారాయణ, బి.వి.సత్య నారాయణ, అధికారులు చంద్ర శేఖర్, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్దన రెడ్డి, ఐలయ్య, ఎస్.సి, ఎస్.టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు దూప్ సింగ్, బత్తుల శంకర్, ఎ.బాల అంకూస్, బి.హనుమండ్లు, ఇ.శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బొచ్చు శంకర్, యం.జగన్ నాయక్, శంకర్ దయాళ్ శర్మ, సారయ్య, నాగయ్య, లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు తగిన వేతనం అందించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు తగిన వేతనం అందించాలని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు మండల ఎంపీడీవో కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సరి అయిన వేతనం ఉండడం లేదని, వారానికి 320 నుంచి 350 రూపాయలు మాత్రమే వస్తుందని దీంతో కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని చేస్తున్న ప్రతి వ్యక్తికి రోజుకి సగటున 307 రూపాయలు చెల్లించాలని సూచిస్తే, కానీ ఇప్పుడు కొందరు ఉపాధి కూలీలు రోజుకు 20 నుంచి 30 రూపాయల వరకు మాత్రమే పొందుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని కేంద్ర ప్రభుత్వం సూచనలను వక్రీకరించొద్దని ఆయన కోరారు. ఉపాధి పని అనేది గ్రామంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న నిరుపేదలకు 100 రోజుల ఉపాధి కల్పన కోసమేనని, దీనికి మీరు రకరకాల ఆంక్షలు విధించడం సరికాదన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో సంబంధిత అధికారులను పిలిచి ఈ సమస్యలను పరిష్కరించాలని వారికి చెప్పడం జరిగిందని, సంబంధిత అధికారులు కూడా స్పందించి రాబోయే రోజుల్లో కూలీలకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు, బిజెపి పార్టీ నాయకులు ఐరుగురాల్ల సంపత్, కొత్త కమలాకర్, కందుల రమేష్, ముక్కెర మణికంఠ, చిదురాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**సూర్య, మంథని**



మంథని మండలంలోని రచ్చపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, రచ్చపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే గారు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి,ఉన్నత విద్యను అభ్యసించి ఈ దేశంలో ఉన్నటువంటి కుల వివక్షత పైన,అసమానతల పైన, అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. పూలే తన చిన్నతనంలో అగ్రకులాల మిత్రుని ఇంట్లో పెళ్ళికి వెళ్లి కుల వివక్షకు, అవమానానికి గురయినాడని, సమాజంలో ఎవరు కుల వివక్షకు గురికాకూడదని, విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ,అందరికీ విద్యను అందించాలని వారు అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారని,తన భార్య సావిత్రిబాయి పూలేను విద్య నేర్పించే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది, మహిళలకు విద్యను అందించడం జరిగిందని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయులు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే గారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ కి ఎల్ఓఏ ఇచ్చి పనులను ప్రారంభించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టులో సి-గ్రూప్ మ్యాన్ పవర్ టెండర్ కాలపరిమితి ముగిసి నాలుగు నెలలు అవుతున్న సందర్భంగా తిరిగి టెండర్ ను మార్చి-09వ తేదీన ఓపెన్ చేయడం జరిగిందని, ఈ టెండర్ ఆర్డర్ కాపీ రావడానికి ఆలస్యం అవుతున్న సందర్భంగా ఎల్ఓఏ లెటర్ సంబంధిత కాంట్రాక్టర్ కు యాజమాన్యం ఇచ్చి పనులను మొదలుపెట్టి కార్మికులకు ఉపాధి కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న శుక్రవారం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు కి వినతి పత్రం అందచేశారు. అదే విధంగా ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణ కు వినతి పత్రం అందచేశారు. ఈ విషయం పై స్పందించిన అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ కి ఎల్ఓఏ ఇచ్చి పనులను మొదలు పెడతామని తెలిపారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓదెలు, రాజయ్య, శ్రీను, సంపత్, రవితేజ, సదానందం, రవి కుమార్, అనిల్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామ%శీ% లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కోమటి కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోరుగం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్ కోసం కిసాన్ సెల్ అధ్యక్షుడు కృథం తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ ఎంపీటీసీ లు పొనకంటి వెంకట్, జలేశ్, రమేష్, కొప్పుల వెంకట్, పెద్దులు శివారెడ్డి,నల్ల రమేశ్,%కావేజ% డైరెక్టర్లు తిప్పిరి అశోక్, బూస రాజేశ్వర్, వేముల సుగునాకర్ రావు, శంకర్ రెడ్డి,దమెర శ్రీను,మీబండి రాజేశ్, నల్ల రామరాజు,పవన్,వాల్గొట్ నరేష్, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## చురుగ్గా కొనసాగుతున్న కాలువ మరమ్మత్తు పనులు

- కుడి కాలువ ద్వారా నీటి విడుదలకు ఏర్పాట్లు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కపేట కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9 లో భాగంగా కుడి కాలువ మరమ్మత్తు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.మల్కపేట నుండి మారుపాక వరకు గల మల్కాపేట రిజర్వాయర్ కుడి కాలువ మరమ్మత్తు పనులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సాగుతున్నాయి.ప్రస్తుత నీటి కరువును దృష్టిలో ఉంచుకొని సాగు, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా ఇట్టి కుడికాలువలోకి నీటిని వదలడానికి గల అడ్డంకులు తొలగించడం జరుగుతుందని . నాగారం పల్లిమక్త గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై పైపులతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తూ, కాలువ లో వివిధ చోట్ల చేరిన పూడిక తొలగించడం జరుగుతుందని ఈఈ కిషోర్ తెలిపారు. త్వరలోనే కుడికాలువకు నీటి విడుదల చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

## ఘనంగా జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో శుక్రవారం జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మొగిలి కరుణాకర్, పట్టణ యువత అధ్యక్షులు బండారి గవాస్కర్,వేములవాడ మండలం అర్బన్ అధ్యక్షులు పార్వతి మహేష్, బోయినపల్లి మండల్ అధ్యక్షులు దయ్యాల రాజశేఖర్, చంద్రగిరి సిద్ధార్థ, వాసం మల్లేశం యాదవ్, అనిల్ గౌడ్, రంజిత్, శేఖర్ పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్‌ను నివారించేందుకు నూతన అదనపు డిటీఆర్ ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపాలిటీ 1వ వార్డులో వేసవి చర్యా ప్రణాళిక కింద ఓవర్‌లోడ్‌ను నివారించేందుకు నూతన అదనపు డిటిఆర్ ను ఏర్పాటు చేసినట్లు జగిత్యాల్ డివిజన్ ఎలక్ట్రిసిటీ డీఈ రాజిరెడ్డి,ఏడీఈ సింధూర్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా డీఈ ఎ. రాజిరెడ్డి మాట్లాడుతూ "వేసవి కాలంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ కట్టుబడి పనిచేస్తోందని,ఏవైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే 1912 నెంబర్‌కు సంప్రదించగలరు" అని తెలిపారు.ఈ కొత్త డిటీఆర్ ద్వారా ఆయా ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండనుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఏఈ నవీన్ తుమ్మల, ఏఈ శ్రీ రాజేశం,విద్యుత్ శాఖ ఉద్యోగులు,స్థానిక నాయకులు షాకీర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆయమ్మ మృతి... సిడిపిఓ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో కోరుట్ల అర్బన్ 1, అంబేద్కర్ నగర్ 2 సెంటర్ లో ఆయాగా పనిచేస్తున్న మంజుల అనారోగ్యంతో మృతి చెందగా మెట్టుపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గంటేడి మంజుల అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందడం వలన ప్రభుత్వ ఆదేశ అనుసారంతో ఆమె అంత్యక్రియలకు పదివేల రూపాయలు నగదు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మనెమ్మ,సూపర్వైసర్ భారతి,గంగారాం,అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సాయిశ్వరి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో

**సూర్య, వేములవాడ: 3**

వేములవాడ పట్టణంలోని 5, 6, 7, 8, 18, 13, 28, 20వ వార్డులలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలలో పాల్గొని, పార్టీ ఆవిర్భావ నుండి ఇప్పటివరకు చేసిన కార్యకలాపాలు వివరించారు. కేవలం నాలుగేళ్లలో జాతీయ పార్టీగా అవతరించిన పరిస్థితులను గుర్తు చేస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలలో ప్రతాప రామకృష్ణ గారు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం మత సమరస్యానికి ప్రతీక

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం బావుసాయిపేట లోని హనుమాన్ దీక్ష స్వాములకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా హనుమాన్ స్వాములకు బావుసాయిపేట లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదానం చేసి హిందూ %-% ముస్లిం భాయ్ భాయ్ అని మత సమరస్యాన్ని చాటి చెప్పారు. హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దశబ్దాలుగా కొనసాగుతున్న.... బహిరంగ మూత్ర విసర్జన....

**- కోరుట్ల పట్టణ నడిబొడ్డున ఏళ్ల తరబడి బహిరంగ మూత్రశాల - పక్కన థియేటర్ మరోపక్క బ్యాంకు,అయినా ఆగని విసర్జన....**

**- అనారోగ్యపాలవుతున్న కాలనీవాసులు,పట్టించుకోని అధికారులు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కాలం గడుస్తున్న,అధికారం మారుతున్న,ఎమ్మెల్యేలు మారుతున్న అక్కడి సమస్య మాత్రం అలాగే ఉంది.మరీ తీర్చలేని సమస్యనా ? అంటే అలా కూడా కాదు. మరీ తీర్చుతున్నరా? అంటే అది లేదు, పట్టణంలో కీలకమైన ప్రాంతంలో బహిరంగ మూత్రానికి కేరఫ్ అడ్రస్‌గా మారినా ఓ వీధి ఆక్రంధన ఇది... కోరుట్ల పట్టణంలోని లక్ష్మి థియేటర్ పక్కన, పాత మున్సిపల్ వెనకాల, గాయత్రి బ్యాంకు పక్కన ఇలా చెప్పుకొంటు వెళితే నాకు గొప్ప పేరే ఉంది,కానీ నాపై ఉన్న వివక్షలో కూడా గొప్ప చరిత్రనే ఉంది,ˊరతరాలనుండి నా ఈ ఏరియా దుర్గంధం నిత్య కృత్యమైంది, కాలం ఏదైనా సరే, సమయం ఎప్పుడైనా సరే, నా ఏరియాలో బహిరంగ మూత్ర విసర్జన చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తారు. ఈ దుర్గంధంతో నా ఈ ఏరియా అనునిత్యం వేదనకు గురవుతున్న పట్టించుకున్న వారు లేరు,1980 సంవత్సరంలో ఈ ఏరియాలో చిన్న దారి ఏర్పాటు చేశారు, అప్పటినుండి నాకు ప్రతిరోజు నరకమే చూపిస్తున్నారు, ఓ పక్క మున్సిపాలిటీ మరోపక్క థియేటర్,మరో పక్క ఏటీఎం ఇలా ఎన్నో ముఖ్యమైనవి ఉన్నప్పటికీ, నా ఏరియా మాత్రం ఎప్పుడు అస్తవ్యస్తంగా ఉంటుంది, పట్టణంలో ఉన్న చెత్తనంతా నా పైన పోస్తారు, దారి పొడవునా మల విసర్జన చేయడం వల్ల ఆ దుర్గంధం భరించలేక కొత్తగా వచ్చిన నాయకుడైన నాకు విముక్తి కలిగిస్తారని ఆశించినప్పుడల్లా నాకు బంగపాటే అవుతుంది. ఈ దుర్గంధం, అపరిశుభ్రత వల్ల ఈ ఏరియాలో వరహాలు,శునకాలు స్వైర విహారం చేస్తాయి, దీంతో మరింత అపరిశుభ్రత ఏర్పడి పక్కనే ఉన్న ఎంతోమంది ఇళ్లల్లకు వాసన వియటం వల్ల చాలా మంది ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు, పరిసర ప్రాంతాల ప్రజలు మున్సిపాలిటీలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ మార్పు మాత్రం లేదు, ఇదే దుర్గంధం పక్కనే ఉన్న షాపు యజమానులు నా వైపు చూస్తారు బాధపడతారు ,మళ్లీ వచ్చి విసర్జన చేస్తారే తప్ప నాపై కనీస కనికరం లేదు. వెరసి నా వల్ల వారు కూడా అనారోగ్య పాలవు తున్నారని బెంగ లేదు, ఎవరికి చెప్పుకోలేక 30 సంవత్సరాల కాలం ఈ బాధను భరిస్తూనే ఉన్నా, థియేటర్కు వచ్చేవారు నాపై చిన్న చూపు చూసి నా వద్దనే విసర్జన చేస్తారు, బ్యాంకు వచ్చేవారికి నేనే అడ్డగా మారాను, ఇలా చెప్పుకొని వెళ్తే పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి వచ్చిన వారు కూడా నన్ను హేళన చేసి నాపై కక్ష కట్టి ఇలా నిత్యం దుర్గంధంతో నన్ను చంపి చంపి చంపేస్తున్నారు, ఎంతమంది కౌన్సిలర్లు వచ్చిన కోరుట్ల ప్రాంతంలో ఉన్న ఎన్నో ప్రాంతాల్లో అభివృద్ధి జరిగినా చివరాఖరకు పట్టణ శివారులో కూడా అపరిశుభ్రత లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టిన నావైపు మాత్రం చూడరూ.... ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు అన్ని వ్యాధులు ఆవహించినట్లు తలడిల్లి పోతాను, వేసిన చెప్తే వేసి డ్రైనేజీ నీటిని డ్యామేజ్ చేసి ఇక్కడ లేని మురికినంత నా వద్ద ఉంచి నన్ను అతలాకుతం చేస్తారు, అయినా ఇన్నేళ్లు భరించిన ఇక నాకు భరించే ఓపిక లేదు ,ఇకనైనా నన్ను బంధ విముక్తిని చేసి నాపై జాలీ చూపించాలని మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నా... ఇది కోరుట్ల పట్టణంలోని లక్ష్మీ థియేటర్ పక్కన ఉన్న సందులోని గల్లి ఆవేదన, సంవత్సర తరబడి ఈ ప్రాంతంలో అపరిశుభ్రత వాతావరణంతో చుట్టుపక్కల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు తీవ్రదుర్గంధం వల్ల లేనిపోని రోగాలు వస్తున్నాయని వాపోతున్నారు, పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ ఏరియాలో మునిసిపల్ అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు, నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు కొన్ని రోజుల పాటు ఈ గల్లిలో మూత్ర విసర్జన చేయకుండా అరికడితే ,అలాగే 1000 రూపాయల జరిమానా విధిస్తామని బోర్డు పెట్టినట్లయితే, కొంతమేరకు నివారించవచ్చు, నిత్యం ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి అక్కడ మూత్ర విసర్జన చేయకుండా చర్యలు చేపడితే ఆ ప్రాంత వాసులను అనారోగ్య బారీనుండి కాపాడవచ్చు..



## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దేశ మొదటి సంఘసంస్కర్తగా, దేశంలో ఉన్న అసమానతలను తొలగించడం కోసం విద్యాను ప్రధానమైన ఆయుధంగా భావించి బడుగు బలహీన వర్గాలకు విద్యను ఆయుధంగా అందించిన మహనీయుడని కొనియాడారు. భారత దేశంలో స్త్రీలను వంటగదికే అంకితం చేసిన మనువాద కుట్ర నుంచి విముక్తి కలిగించే ఆయుధంగా విద్యను అందించడం కోసం సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకర్, సిరిగిరి రామచందర్, బొడ్డు రాములు, గుండా థామస్, గుడిసె మనోజ్ కుమార్, గసికంటి ప్రభాకర్, జింక శ్రీధర్, రాగుల రాంప్రసాద్, గుడిసె కిషన్, సామర్ల ప్రతాప్, ముద్రకోల గణేష్, జింక శ్రీకాంత్, కొమ్ము రణధీర్, నేదురు జనార్ధన్, శంకర్ మల్యాల శంకర్, కొమ్ము తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ లబ్ధిదారులకు సి.ఎం .ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.



## ఘనంగా జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకల

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో శుక్రవారం జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలె అని కొనియాడారు. గొప్ప సంఘ సంసకర్త అని, 1870లో మొట్టమొదటి మహిళా బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడని కొనియాడారు. జ్యోతిరావు పూలె విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మొగిలి కరుణాకర్, పట్టణ యువత అధ్యక్షులు బండారి గవాస్కర్,వేములవాడ మండలం అర్బన్ అధ్యక్షులు పార్వతి మహేష్, బోయిన్పల్లి మండల్ అధ్యక్షులు దయ్యాల రాజశేఖర్, చంద్రగిరి సిద్ధార్థ, వాసం మల్లేశం యాదవ్, అనిల్ గౌడ్, రంజిత్, శేఖర్ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలిలి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల అనంతరం పట్టణంలోని అన్ని మస్జిదుల వద్ద ముస్లింలు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, యువత చేతికి నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెట్టుతోందని విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీ మద్యం దుకాణాలు బంద్

**- కరీంనగర్ సీపీ గౌస్ అలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నాం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వైన్స్ షాపులు . బార్లు, క్లబ్, మద్యం డిపోలు మూసివేస్తున్నట్లు కరీంనగర్ సీపీ గౌస్ అలం ఆదేశాలు జారీ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా శాంతిభద్రతల దృష్టా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆదేశాలను ఎవరైన ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు మొత్తం బార్లు వైన్ షాపులు ఇతర మద్యం డిపోలపై పోలీసు నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.



## రోడ్లను శుభ్రం చేసిన కిసాన్ మోర్చ జిల్ల అధ్యక్షుడు

**సూర్య - కథలాపూర్**

బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని గంబీర్ పూర్ గ్రామంలో గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమంలో బిజెపి కిసాన్ మో ర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి బిజెపి జెండా ను ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులను కలిసి మాట్లాడారు. అలాగే మన పార్టీ కేంద్రంలో,రాష్ట్రంలో ఎదుగుదలను వివరించారు. కార్యకర్తలతో మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేయాడానికి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం వద్ద రోడ్ల ను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శక్తి కేంద్ర ఇంచార్జ్ బూత్ అధ్యక్షులు, గట్ల అంజయ్య, జవ్వాజి లింగమూర్తి, దాసరి జలంధర్, గట్ల ప్రణయ్ జవ్వాజి రఘు, కాల్వ సాయి రెడ్డి, బత్తుల రాజేందర్,లంకదాసరి మున్నా, కొత్తూరు నగేష్, మ్యాకల రాజేష్, జవ్వాజి సాయిరెడ్డి, గుంటుక జగన్, ఏబుజి నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళులు

**సూర్య కరీంనగర్**

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో కరీంనగర్ లో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద వారి చిత్ర పాఠానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకోవాడం జరిగింది.ఈ సందర్భంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటానికి పునాది వేశడాని బహుజనులకు విద్య మరియు సమానత్వం కోసం అదేవిధంగా మహిళల హక్కుల కోసం వారికి అన్నిరకాల ప్రోత్సహి ంచడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, వారల శ్రీనివాస్, కలర్ సత్తన్న, కొడూరి పర్శరం గౌడ్, కర్రె పావని, శ్రీలత, జక్కం సంపత్, కల్వ మల్లేష్ యాదవ్, తూల భాస్కర్ రావు సర్వేశం, కర్రె శ్రీనివాస్, పోన్నం అనీల్ గౌడ్ శ్రీనివాస్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్**


మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పూలే జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కరీంనగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పూలే త్యాగాలను, సమాజానికి సేవలను గంగాడి కృష్ణారెడ్డి గుర్తుచేసుకొని మాట్లాడారు. సామాన్యుడిగా మొదలై, సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అంటరానితనం , కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు.

# పూలే వేసిన బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తి

- సింగరేణిలో బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి
- మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ
- జాతీయ బీసీ సంఘాల నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

**సూర్య-గోదావరిఖని**

వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు మహాత్మా జ్యోతిరావ్ పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం పూలే 198వ జయంతి సందర్భంగా సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆవరణలో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహా అవిష్కరణ మహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, అసమానతల కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడిగా, సంఘ సేవకు డిగా వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్ఫూర్తిగా తీసు కుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులు ఎల్లవేలలా సిద్ధంగా ఉంటామని ముక్త కంఠము



తో ప్రతినబూనడం జరిగింది. గతంలో బీసీలపై ఎన్నో అవమానాలు, అనిచివేతలు చిన్న చూపు ఉండేదని, బీసీ అభ్యున్నతికి పూలే బాటలో తాము పయనించనున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో కుడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్‌లను తప్పకుండా సాదిస్తామని, బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులు వారి యొక్క పిల్లలను ఉన్నత చదువులు చదివించి కలెక్టర్లు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఉన్నత ఆఫీసర్లు అయి ఉన్నత స్థానాలకు వేల్లాలని కోరారు. ఉన్నత చదువుల ద్వారా, ఉన్నత స్థానాలకు వెళ్లడం ద్వారానే బీసీలలో ఒక గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. బీసీల పోరాటం ఆకలి పోరాటం కాదని అత్మ గౌరవ పోరాటం అని అన్నారు. సింగరేణికి మంచి చైర్మెన్ వచ్చారని వారు తప్పకుండా సింగరేణి బీసీ ఉద్యోగుల అభ్యున్నతికి సహకరిస్తారనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని కృష్ణయ్య తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి రామగుండం ఏరియా-1 జిఎం డి.లలిత్ కుమార్, ఎస్.బి.సి.ఈ.ఎ ఫౌండర్ పంజాల శ్రీనివాస్, ప్రెసిడెంట్ వసంత్ కుమార్, బీసీ లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, పిఒ చంద్ర శేఖర్, ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే, ధీటి చంద్రమౌళి, మల్లేశం, జనరల్ సెక్రటరి వూట్ల దేవాచారి, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, యునియన్ నాయకులు సదానందం, రాజి రెడ్డి, యాదగిరి సత్తయ్య, కయ్యుం, వడ్డేపల్లి శంకర్, మోహన్, పెంచాల తిరుపతి, గుర్రం ప్రభుదాస్, నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ఏసిపి మడత రమేష్, మెందె రమేష్, బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన వివరించాలి

- గావ్ ఛలో-బస్తీ ఛలో కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కేంద్ర ప్రభుత్వ పథ కాలను కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రజల కు వివరించాలని బిజెపి పెద్దపల్లి జిల్లా ఉపాధ్య క్షురాలు కాసగోని నిర్మలాదేవి పేర్కొన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టం పేట గ్రామంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలాదేవి గ్రామంలోని ముఖ్య కార్యకర్తలతో కలిసి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలను చుబ్రపరిచారు. అదేవిధంగా గ్రామంలోని విశ్వకర్మ లబ్ధిదారులను కలిశారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని కార్యకర్త ఇంట్లో సహపక్తి భోజనం చేశారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కిలో భరిస్తూ మొత్తం తామే ఉచితంగా ఇస్తున్నామం టూ ప్రచారం చేసుకోవడం విడ్డూరం అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో మోడీ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతూ దేశాన్ని అభ్యున్నత స్థాయికి తీసుకుపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వాటి యొక్క వివరాలు గ్రామ గ్రామాన తిరిగి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఆవిర్భావ కార్యక్రమాల మండల ఇంఛార్జీ బూషణ అన్వేష్, బిజేపి సీనియర్ బూత్ అధ్యక్షుడు చిక్కుల శివ,శంకరా చారి,సల్పాల సది, రాగుల రాజ్ కుమార్,సంపత్,కొప్పుల ప్రకాష్,ఓమేష్,సాయి క్రిష్ణ,మామిడి తేజేశ్వర్,రాజ్ కుమార్,సంజయ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దీటి చంద్రమౌళి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దీటి చంద్రమౌళి ను నియమించారు. ఆర్జీ-1 డివిజన్ ఓసీపీ-5 ప్రాజెక్టులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, బీసీ ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎస్ బిసిఈఏ వ్యవ స్థాపక అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ చేతుల మీదుగా దీటి చంద్రమౌళికి నియామక పత్రం అందచేశారు.

## సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలేకు నిజమైన నివాళి

- సీఎండీ నేనావత్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకల జనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమా జంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మా జ్యోతిరావ్ ఫూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మా జ్యోతిరావ్ ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ ఫూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి ఫూలేకు స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహెూన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీజీఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

- వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లిం వ్యాపారస్తుల బంద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని ముస్లిం వ్యాపారు లు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ముస్లిం లకు చెందిన బట్టల దుకాణలు, చెప్పుల దుకా ణాలు, జనరల్ స్టోర్స్, పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, పంక్చర్ షాపులు, హెూటల్లు,ఆటో స్టోర్స్, స్వచ్ఛందంగా తమ షాపులు మూసివేసి బందు నిర్వహించి తమ నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణానికి చెందిన పలువురు ముస్లిం వ్యాపారులు పాల్గొన్నారు.

## బేగంపేటలో చేతి బోరు పంపు నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామం లోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం పబ్లిక్ చేతి బోరు పంపు నిర్మాణం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ ముత్తె చంద్రమౌళి దాసరి శివ తెలిపారు. త్రాగునీటి సమస్యను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే బేగంపేట గ్రామానికి చేతి బోరు పంపు మిషన్ ను పంపించారని వారు వెల్లడించారు. గడిచిన పది సంవత్సరాలుగా చౌరస్తాలో చేతి బోరు పంపు బస్ స్టేషన్ లేకపోవడం బాధాకరమన్నారు. కాగా ఈ నెల 18న చౌరస్తాలో దివంగత మాజీ శాసన సభాపతి శ్రీపాదరావు స్మారక బస్ స్టేషన్ ను నిర్మించనున్నట్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊదరి రవీందర్, నేదురు సురేష్, అనవేని రాయమల్లు, దుర్గి కొమురయ్య, ఇల్లందుల సంజీవ్, కెక్కర్ల శ్రీనివాస్, ఊదరి సది, రేగళ్ల రాజేశం, అంకతి కుమార్, గూడెల్లి సురేష్, దాసరి శ్రీనివాస్, రుద్రవేణ మల్లేష్, తాళ్లపల్లి రమేష్, ఊదరి రాయమల్లు, వేముల రాజయ్య, ఎస్కే కాజా పాషా, సిరిపురం శ్రీనివాస్, ఇల్లందుల కరుణాకర్, ఇల్లందుల బాపు, గుండా శ్రీనివాస్, ఇల్లందుల సతీష్, ఊదరి రమేష్, నూతికాడి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల పెద్దకల్వల బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల పెద్దకల్వల బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల పెద్దకల్వల బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడారు. 'ఓ' (ఔట్స్టాండింగ్=85శాతంపై మార్కులు) గ్రేడ్ సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించి మరింత కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరము ఓ గ్రేడ్ సాధించిన విద్యార్థులు మరియు ఇతర విద్యార్థులు యూనివర్సిటీ ర్యాంకుపై ప్రయత్నించాలని కోరారు. దేశంలోనే పేరున్న సంస్థలైన ముంబైలోని సెబి మరియు ఎన్ ఐ ఎస్ ఎం వారు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించిన ఫైనాన్షియల్ లిటరసీ పోటీలలో కళాశాల పది మంది విద్యార్థులు పాల్గొని సర్టిఫికెట్ పొందడం మరియు వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. 'ఓ' గ్రేడ్ సాధించిన విద్యార్థులు శివాని మరియు రత్న భవిష్యత్తులో ఇంకా మంచి గ్రేడ్ సాధించడానికి కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన డాక్టర్ ఏ సతీష్ కుమార్,అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జి పురుషోత్తం,కళాశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలో మహనీయుల జయంతి ఉత్సవాలు

**సూర్య మంథని**



శాతవాహన యూనివర్సిటీ ఆదేశానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ఐక్యూఏసి, ఎన్.ఎస్.ఎస్, చరిత్ర మరియు సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్.పరిశయ్య మాట్లాడుతూ భారతీయ సామాజిక సంస్కరణకు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ ముగ్గురు మహానుభావులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, రంగోలి పోటీలను నిర్వహించి, పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థుల కు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, కృష్ణ,ఫర్జానా, మానస, రజిత, సహజ, బోధనేతర సిబ్బంది సుధాకర్, అశోక్, శ్రీనివాస్, రాజు, సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య మంథని**

విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా ఉప కేంద్రం పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మంథని విద్యుత్ శాఖ ఏ.ఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 08:00 గం"ల నుండి 10:00 గం.ల వరకు మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉప కేంద్రాలలో విధ్యుత్ సరఫరా జరగదని, అందుకు విద్యుత్ వినియోగదారులు సహక రించాలని ఏఈ రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# సంస్కృతంతో తెలుగు భాషా, సంస్కృతికి చేటు

## - బోర్డు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి - తెలుగు అధ్యాపకుల సంఘం డిమాండ్

**సూర్య, హుజురాబాద్**

తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలంగాణలో ఇంటర్మీడియట్ లో తెలుగు స్థానంలో సంస్కృతం ప్రవేశపెట్టాలనే నిర్ణయం వల్ల తెలుగు భాషకు, సంస్కృతికి చేటు తెస్తుందని, ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తెలుగు అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం హుజురాబాద్‌లో తెలుగు అధ్యాపకుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోసికొండ తులసీదాస్ మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతంను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించడం పట్ల తెలుగు భాష, తెలుగు సంస్కృతి, సాహిత్యం, సాంప్రదాయాలు దెబ్బతింటాయన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలుగు భాషాభిమానుల్లో, సాహిత్యాభిమానుల్లో, తల్లి తండ్రులలో తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. తెలుగు భాష దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రజల భాషగా ఉందని, తెలుగును " ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ " అని పాశ్చాత్యులు కొనియాడారని, " దేశభాషలందు తెలుగు లెస్స " అని ఆ కాలంలో రాజులు ప్రకటిస్తే నేటి కాలంలో ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలుగు " లెస్సు" అవుతుందని అన్నారు. నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, తెనాలి రామకృష్ణ, గురుజాడ అప్పారావు, కాళోజీ నారాయణరావు నుండి అనేక మంది తెలుగు కవులు, తెలుగు భాషాభిమానులు తెలుగు భాషను ప్రోత్సహించారని ఆయన అన్నారు. శ్రీ శ్రీ, సినారే, పివి నరసింహరావు, అందే శ్రీ, గోరేటి వెంకన్న లు భాషాభివృద్ధికి చేసిన కృషి ప్రభుత్వం తీసుకుంటున్న



నిర్ణయం వల్ల తెలుగు భాష త్వరలోనే కనుమరుగు అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇంగ్లీష్ భాషా మోజుతో తెలంగాణలో తెలుగు మీడియం పాఠశాలలు ఇప్పటికే కనుమరుగు కాగా తాజాగా ఇంటర్ బోర్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో భాష తెలుగు స్థానంలో సంస్కృతం ప్రవేశపెట్టడంతో తెలుగు భాష ఉనికి పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కేవలం ఇంటర్మీడియట్ స్థాయిలోనే సంస్కృతం భాష ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, కేవలం ఇంటర్ లో ఎక్కువ మార్కులు రావడం కోసం మాత్రమే విద్యార్థులు సంస్కృతాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ కళాశాలలలో అధిక మార్కులు రావడం కోసం తద్వారా వారి అడ్మిషన్లు పెంచుకోవడం కోసం మాత్రమే సంస్కృతం భాషను వారు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ పరిణామాల వల్ల కొన్నాళ్ల తర్వాత తెలుగు భాష అంటే తెలియని పరిస్థితి వస్తుందని, పేరు తెలుగు మాతృభాష అని చెప్పుకోవడం తప్ప దేనికి పనికి రాదని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా తెలుగు భాష మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష అభివృద్ధి కోసం అనేక రాష్ట్రాలు తమ భాషను ప్రాథమిక స్థాయిలో తప్పనిసరిగా పిల్లలు చదవాలని నిర్దేశిస్తుండగా మన రాష్ట్రంలో మాత్రం కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి లొంగి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. ఇది ఒక్కరి కోసం కాకుండా మన భాషపై జరుగుతున్న దాడిగా ప్రతి ఒక్క భాషాభిమాని ముందుకు రావాలని అన్నారు. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం ఒత్తిడి వల్ల ఈ నిర్ణయానికి వచ్చినట్లు భావిస్తున్నామని అన్నారు. తల్లి తండ్రుల మనోభావాలను, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే విద్యార్థుల కుటుంబ నేపథ్యంను, అధ్యాపకుల సూచనలను, తెలుగు భాషాభిమానుల వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని, ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు ఈ ఆలోచనను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు గడ్డ మీద పుట్టి, తెలుగు భాషను కాపాడుకుందాం లేకుంటే ఈ భాష అంతరించి పోతుందని, భావి తరాలకు తెలుగు భాష గురించి, సాహిత్యం, సాంప్రదాయాలు గురించి తెలియాలి అంటే ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో తెలుగు అధ్యాపకుల సంఘం నాయకులు వివేకానంద, ప్రేమ్ సాగర్, సంధ్య, యం. శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**- మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న**

**సూర్య, జమ్మికుంట రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి వేసవికాలంలో ఏర్పడే తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటుందని జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం బోర్‌ను ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శుక్రవారం వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ రమ, గ్రామ కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి, జాన్, మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలు

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధునిక భారతదేశంలో సామాజిక సాంస్కృతిక ఉద్యమాన్ని నడిపించిన సంఘ సంస్కర్త నవయుగ వైతాళికుడు, సామాజిక తత్వవేత్త బహుజన వర్గాల ఆశాజ్యోతి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి, మహాత్మ జ్యోతి బాపూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో పాటు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు తాళ్ల నరేష్ మహారాజ్,పందిపెల్లి తిరుపతి, బోయిని రాజు,బోయిని కొమురయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అవగాహన కార్యక్రమం

**సూర్య, మంథని**



ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భోజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్,ఎస్టీ సెల్ ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ పంచాయతీల్లో కాషాయ జెండా ఎగురుతుంది

**- బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామం 222వ బూత్ అధ్యక్షులు చిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కమిటీ సమావేశం నిర్వహించి బిజెపి జెండాలతో కార్యకర్తలతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకత్వం గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రజల వద్దకు బీజేపీ పార్టీ చేరే విధంగా తీసుకున్న కార్యక్రమం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకోమటిపల్లి ఇంచార్జి తుపాకుల సతీష్, బూత్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, చిట్ల తిరుపతి, తూడి శేఖర్, మూడేడ్ల సాయి, చిట్ల రవి, చిట్ల వెంకటేశం, మూడేడ్ల రామస్వామి, ముక్క శ్రీనివాస్, చుక్క వెంకటస్వామి, నిదుర శంకర్, మారపెల్లి ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.

## బిఆర్ఎస్వి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వేములవాడ**



వేములవాడలో శుక్రవారం బిఆర్ఎస్వి పోస్టర్‌ని విద్యార్థులతో కలిసి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యానికి మంత్రి వున్నాడు కానీ విద్యకు మంత్రి లేడని వాపోయారు. విద్యార్థుల, నిరుద్యోగుల పక్షాన ఎల్లపుడు నిలిచేది బిఆర్ఎస్వి అని చాటిచెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ఫీజ్ రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని, వెంటనే విద్యా వ్యవస్థను కాపాడవలసిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, ఎండి పర్వేజ్, రాకేష్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**సూర్య, వేములవాడ**



వేములవాడ గుడి చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. గుడి చెరువులో మహిళ మృతదేహం ఉందనే సమాచారం రాగా, అట్టి మృతదేహాన్ని బయటకు తీసి చూడగా, సుమారు 35-40 సంవత్సరాలు ఉన్న మహిళగా పోలీసులు గుర్తించారు. దాదాపు నాలుగు నుండి ఐదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని, మహిళ బ్లాక్ కలర్ టాప్ ధరించి ఉందని పేర్కొన్నారు. మృతురాలి వివరాలు ఎవరికైనా తెలిస్తే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు.

## హైమాక్స్ లైట్ ప్రారంభం

**సూర్య, ఇబ్రహీంపట్నం**




నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి మంజూరైనా నిధులతో ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్ ను బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.రాచకొండ యాదగిరి ప్రారంభించడం జరిగింది. రాచకొండ యాదగిరి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ లో నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి వివిధ గ్రామలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయాని ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్ అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి నిజామాబాదు పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదశివ్, బీజేపీ జిల్లా నాయకులు డా. వెంకట్ రెడ్డి నాయకులు శ్రీధర్ రెడ్డి రణధీర్, వెంకటేష్, చారి, సంజీవ్, నరేష్, మల్లేష్, మహేష్, ప్రవీణ్, వంశీ, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాలొగొన్నారు.

## పూలే అడుగుజాడల్లో నేటి యువత నడవాలి

**- ఘనంగా పూలే జయంతోత్సవ వేడుకలు**

**సూర్య, హుజురాబాద్**





సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గం గొప్పదని, ఆ మార్గంలో నేటి యువత నడవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతోత్సవ వేడుకలు జయంతోత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల బాలికల పాఠశాల చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, పూలే జయంతోత్సవ కమిటి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, ప్రజా సంఘాల నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం, సొల్లు బాబు, ఖాలీద్ హుస్సేన్, కుమార్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, వేల్పుల రత్నం, ప్రభాకర్, రవీందర్, సమ్మయ్య, అక్కినపల్లి శిరీష, పుష్పలత, చిలకమారి శ్రీనివాస్, నారాయణ, కొలిపాక శంకర్, రామ్ నారాయణ గౌడ్, ఆలేటి రవీందర్, మిడిదొడ్డి రాజు, రామ్ రాజేశ్వర్, బిక్షపతి, సునీత, సాగర్ పాల్గొన్నారు.

# దార్శనికుడు జ్యోతిబా పూలే 198వ జయంతి నివాళ్లు

## - యువ ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**సూర్య, చిగురుమామిడి**

చిగురు మామిడి మండలం, ఉల్లంపల్లి గ్రామం లో సామాజిక జ్ఞానోదయుడు మహాత్మ జ్యోతి భాపులే జన్మదిన సందర్భంగా ఉల్లంపల్లిలో రెండు సెంటర్ల అంగన్వాడీ పిల్లలకు ఆట బొమ్మలు జీవ ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పూలమాలలు వేసి ఆ మహనీయుడి ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉల్లంపల్లి లో ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్ లకు పిల్లలు ఉల్లాసంగా ఆడుకొనుటకు ఆట బొమ్మలను డొనేషన్ చేసారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్,పూలె గురుంచి మాట్లాడుతూ అతనొక నవయుగ వైతాళికుడు, సామాజిక జ్ఞానోదయుడు, గొప్ప సంఘ సంస్కర్త, మహా తత్వవేత్త, విప్లవ రచయిత, అణగారిన వర్గాల అభ్యున్నతే అతడి లక్ష్యం. ఆ మహనీయుడే నా జీవితానికి స్ఫూర్తి అని భవిష్యత్ లో కూడా చదువు కోసం ఆర్థికంగా కష్టాలు అనుభవిస్తున్న విద్యార్థులకు తనకు తోచినంత సహాయం చేయటంలో ఎప్పుడు ముందుంటానుఅని చెప్పారు. హుస్నాబాద్, మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం పాటుపడిన సంఘ సంస్కర్త..నవ సమాజ స్థాపన లో బావి తరాలకు స్ఫూర్తి ప్రధాత అయిన పూలె దంపతుల విగ్రహాలను ఎక్కడ లేని విధంగా చిన్న గ్రామం అయిన ఉల్లంపల్లి లో స్థాపించిన సుధగోని మానస- శ్రీనివాస్ దంపతులను అభినందించారు. అంతేకాకుండా ఆ మహనీయుల ఆలోచన విధానం, విగ్రహ దాతలు అయిన మానస- శ్రీనివాస్ దంపతులకు కూడ ఉండబట్టే ఇంత మంచి కార్యక్రమం చేయగలిగి. ఈ జిల్లాలోనే ఉల్లంపల్లి గ్రామం కి ప్రత్యేక



గుర్తింపు తీసుకొని వచ్చారు అని కొనియాడారు.మండల తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ, ఎంపీడీఓ మధుసూదన్ మాట్లాడుతూ మహిళల చదువు కోసం పూలె దంపతులు జీవితాన్ని దారాపోశారు. పోరాటం ఫలితం వలనే మనమంతా ఈ రోజు ఇక్కడ స్వేచ్ఛ గా మాట్లాడుతూ జీవించాంగలుగుతున్నాం అన్నారు. ఇంతటి మహనీయుల విగ్రహం లను ఉల్లంపల్లి గ్రామం లో యూనివర్సిటీ స్థాయిలో నిర్మాణం చేయటమే కాకుండా రేపటి భావి భారత పౌరులు అయిన చిన్న పిల్లలకు ఆట వస్తువులు ఇచ్చి వాళ్ళ చిరునవ్వు కోసమై డొనేషన్ చేసిన సుధగోని మానస-శ్రీనివాస్ దంపతులను ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్, మాట్లాడుతూ కుగ్రామము అనుకున్న ఉల్లంపల్లి ని ఈ మహనీయుల విగ్రహాలతో జిల్లాస్థాయిలో వన్నె తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం చాలా సంతోషము అన్నారు. వారి యొక్క త్యాగ ఫలం అందరికి తెలిసి సమాజంలో పెను మార్పుకు నాంది పడింది అన్నారు.ఈ రోజు మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు కూడ ఉల్లంపల్లి గ్రామం పేరుని తరతరాలు గుర్తు ఉంచుకుంటారు అని తెలుపుతూ విగ్రహ ధాత దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఉల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్ మహనీయుల వేడుకలకు ఉల్లంపల్లి గ్రామముకి వచ్చిన అతిథులకు ధన్యవాదములు తెలిపారు.అంగన్వాడీ టీచర్స్ కోల శారద, నర్సింగోజు పద్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చిన్న పిల్లలకు ఆడుకొనుటకు ఆటబొమ్మలను డొనేషన్ చేసిన సుధగోని మానస

**- శ్రీనివాస్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సత్కారం చేసారు**


ముఖ్య అతిథులుగా చిగురుమామిడి మండలం తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఉల్లంపల్లి గ్రామం కార్యదర్శి జ్యోతి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్ ఉల్లంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ సుధగోని రాజు, సుధగోని రామచంద్రం, దాసరి ప్రవీణ్ కుమార్ సుందర గిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,గండె సంతోష్ ఉల్లంపల్లి గ్రామ ప్రధానోపాధ్యాయులు సాధిక్ అలీ, అంగన్వాడీ టీచర్స్ శారద, పద్మ, యువప్రతిభ యూత్ సభ్యులు సుధగోని దినేష్, బుర్ర సంపత్ కుమార్ నాంపల్లి తిరుపతి, కొలిపాక పవన్, ఆకుల శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, బండి కిష్టయ్య, నర్సింగోజు విజయ్, సిద్దూ ఉల్లంపల్లి మహిళా సంఘము అధ్యక్షురాలు చీమూర్తి లత, వి వో ఏ బుర్ర శ్రీలత, సాధిక, కోల హరిణి, కొత్తపల్లి సుజాత, గ్రామస్తులు రాములు, కనుకవ్వ సుజాత, ఆనందం, అలువల శంకర్, కోల ప్రసాద్, బల్లు భారతవ్వ, విజయలక్ష్మి మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజవంతం చేసారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- హన్ మత్ వాహనం పై సీత రాముడు**

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలోని శ్రీ సీతా రామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవా ల్లో భాగంగా శుక్రవారం అరవ రోజు వేద పండితుల మంత్రోత్స వాల నడుమ హోమం బలిహ రణం నిర్వహించారు. శ్రీ సీతా రామ స్వామి వారు హన్ మత్ వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. హన్ మత్ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.స్వామివారికి మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వీణవంక మండలం ఇప్పల పల్లి గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే సేవలను కొని యడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని, స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషి చేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకలో మండల ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ ఎలవెన సదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎల వెన రమేష్, ఎలవెన శ్యామ్ సుందర్, కొయ్యాడ లక్ష్మణ్, కదాసి రవీందర్, రేగుల సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



ఏబీవీపీ, సేవ భారతి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ - 2025 శిక్షణ తరగతులు శు క్రవారం హుజురా బాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సేవ ప్రముఖ్ గుంటి శ్రీనివాస్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోస్కుల అజయ్‌లు మాట్లాడుతూ ఏబీవీపీ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యారంగంలోని ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తుందని అన్నారు. దేశభక్తి కలిగిన యువత ను ఏబీవీపీ తయారు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాథ్స్ టీచర్ శ్రీనివాస్, ఓంకార్, సాయి, బిట్టు, అభిలాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్ తిరుపతిని పరామర్శ

**- మండల విద్యాధికారి పావని**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని,ఇందుర్తి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ టీచర్ నడి గొట్టు తిరుపతి సతీమణి (భార్య) సంధ్యారాణి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా మండల విద్యాధికారి పావని ఇందుర్తిలో తిరుపతినీ పరామర్శించి అతని భార్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంధ్య చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు. సంధ్య రాణి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని తిరుపతి పిల్లలకు మనో ధైర్యం తెలిపారు. విద్యాధికారి పావని వెంట ఇందుర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ, పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ఫైర్ సిబ్బంది అవగాహన

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రైవేట్ సూపర్ మార్కెట్‌లో జిల్లా అగ్నిమాపక అధికారి కరీంనగర్ ఆదేశాల మేరకు అగ్నిప్రమాదాల జరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవల్సిన చర్యలు పట్ల చొప్పదండి అగ్ని మాపక దళం వారు అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదం జరిగితే దాని ని ప్రాథమిక దశలో గుర్తించి వెంటనే అగ్నిమాపక పరికరాలు (ఫైర్ ఎక్స్ టింగుషేర్) ఉపయోగించి వెంటనే అగ్ని ప్రమాద నివారణ ఎలా చేయాలని మార్ట్ సిబ్బంది సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అగ్ని మాపక సిబ్బంది ఎల్ ఎఫ్ సిహెచ్. నరేందర్,ఈ శేషి కుమార్,కె.సతీష్, ఎన్.నరేందర్, డి.సాగర్ బి.శ్రీనివాస్, మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అరుణ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది యతిపతి అరుణ్ కుమార్ శుక్రవారం ఎన్నికయ్యారని ఎన్నికల కమిటీ సభ్యులు భూమిరెడ్డి, జేమ్స్, అమరేందర్ రెడ్డి, సత్యనారాయణలు తెలిపారు. కార్యదర్శిగా ఎర్రోళ్ల రమేష్ విజయం సాధించాడని, కాగా ఉపాధ్యక్షుడిగా నూతల శ్రీనివాస్, కోశాధికారిగా బాగోతం కుమార స్వామి, సహాయ కార్యదర్శిగా పిట్టల రాజేష్, లైబ్రరీ సెక్రటరీగా చౌడమల్ల భాను కిరణ్, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీగా ఇరుమండ్ల జైపాల్, సీనియర్ ఈసీ మెంబర్‌గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్‌గా తునికి రవి, మహిళ ఈసి మెంబర్‌గా శ్రీరామ్ శిరీషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు బిల్లును విరమించుకోవాలని వినతి

**సూర్య, హుజురాబాద్**



వక్ఫ్ బోర్డు బిల్లును కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలని కోరుతూ శుక్ర వారం హుజు రాబాద్ ఆర్డీవో రమేష్ బాబుకు మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదం తెలిపిన బిల్లును విరమించుకోవాలని అన్నారు. ముస్లింల మనోభావాలను ఈ బిల్లు దెబ్బతీస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు సయ్యద్ అజీమ్, మజీద్, కౌసర్, మొహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ సజ్జు, మొహమ్మద్ ముజారుద్దీన్, సయ్యద్ సలీం, సయ్యద్ అబ్దుల్లా, మహమ్మద్ బాసుమియా, మహమ్మద్ రహీం, మహమ్మద్ రాజు, మహమ్మద్ మిర్జా, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 12వ తేది శనివారం హుజురాబాద్ పట్టణంతో పాటు మూడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 33 కెవి హుజురాబాద్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 08:30 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. ఈ కారణంగా హుజురాబాద్ పట్టణం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.